LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,191 | పేజీలు -12 | గురువారం - 06 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

## తెలంగాణ, మహారాష్ట్రల మధ్య

# సమావేశం ఏర్పాటు చేయాలి

### బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదు

- ★ తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది
- ★ 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ని ముఖ్యమంత్రి కోరారు
- ★ ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటి వసతి ఏర్పడుతుంది



హైదరాబాద్: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి , రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మిగతా 2 లో

## హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే... ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

### ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్



- అమెరికాతో చర్చలు జరగడం లేదంటూ ఇరాన్ ఖండన
- ఒమన్‌తో మాత్రమే సంప్రదింపులు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు
- హార్ముజ్ జలసంధి భవిష్యత్తుపై కొనసాగుతున్న అనిశ్చితి



### విశాఖలో పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్

## ఎక్సలెన్స్‌కు శంకుస్థాపన

### కేవలం బ్యాడ్మింటనే ఎందుకు? సింధుకు చంద్రబాబు సవాల్.. ఆసక్తికర విషయం చెప్పిన లోకేశ్

- ★ ఇది బహుళ క్రీడా కేంద్రం, సీఎం చంద్రబాబు సూచనతోనే రూపకల్పన
- ★ సంస్థలే ఛాంపియన్లను నిర్మిస్తాయని, క్రీడలు వ్యక్తిత్వాన్ని పెంచుతాయని వ్యాఖ్య

అమరావతి: ఒలింపిక్ పతకాలను అథ్లెట్లు గెలుస్తారని, కానీ ఆ ఒలింపిక్ కలలను సాకారం చేసేది అకాడమీలేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పీవీ సింధు అకాడమీ అలాంటి ఛాంపియన్లను తయారుచేసే గొప్ప సంస్థగా ఎదుగుతుందని ఆయన మిగతా 2 లో



### అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

### డీఎస్సీపై నారా లోకేశ్

- నేటి నుంచి ఏపీ టెట్ ప్రారంభం
- అభ్యర్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు
- ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచన
- టెట్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్

డిసెంబర్‌లో డీఎస్సీ పరీక్షలు

## మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి.. మెటాకు కేంద్రం అల్టిమేటం



- ప్రధాని వీడియో తొలగింపుపై జుకర్‌బర్గ్‌కు 3 రోజుల గడువు
- క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సూచన
- లేకపోతే సేఫ్ హార్బర్ రక్షణపై చర్యలుంటాయని హెచ్చరిక
- సాంకేతిక లోపమే కారణమని మెటా వివరణ
- మెటా వివరణపై ఐటీ శాఖ అసంతృప్తి
- చిన్నారుల అసభ్యకర కంటెంట్‌పై సోషల్ మీడియా సంస్థలకు మరో హెచ్చరిక



### సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో

## విద్యా రంగానికి పెద్దపీట..

### పాఠశాల విద్యకే రూ.44,527 కోట్లు

- ➤ కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు

తమిళనాడు: ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది. మిగతా 2 లో



### అమరావతే ఏపీ ఆత్మగౌరవం..

- జగన్ పాలనపై విరుచుకుపడ్డ హోంమంత్రి అనిత
- అమరావతి పనులను పరిశీలించిన అనిత, కొండపల్లి శ్రీనివాస్
- మూడు రాజధానుల పేరుతో ప్రజలను జగన్ మోసగించారన్న అనిత
- అమరావతి పనులను ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపు

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు

# ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

### యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్

- ➤ ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్
- ➤ రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు
- ➤ సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతా 2 లో




### తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్.. డయల్ 112తో అన్ని సేవలు

- ఒకే నంబర్‌తో పోలీస్, అంబులెన్స్ ఫైర్ సేవలు
- హైదరాబాద్‌లో కొత్త కాల్ సెంటర్‌ను ప్రారంభించిన డీజీపీ
- కాలర్ లొకేషన్‌ను గుర్తించి వెంటనే ఆయా సేవలకు సమాచారం
- సమీప బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకునేలా చర్యలు
- ఏడాది పొడవునా 24 గంటలు 112 సేవలు అందుబాటులో
- అత్యవసర సేవల్లో ఏఐ వినియోగాన్ని పెంచనున్నట్లు డీజీపీ వెల్లడి

### సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో

## రేవంత్ కుమ్మక్కయ్యారా?

### హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు



- ⏩ సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- ⏩ దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- ⏩ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

హైదరాబాద్: కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన మిగతా 2 లో

## కూటమి పాలనలో రైతులు

# తీవ్రంగా నష్టపోతున్నారు

### రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

- ➤ కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు
- ➤ దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- ➤ పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- ➤ వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ➤ ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా మిగతా 2 లో

## హోర్ముజ్‌ను వెంటనే తెరవకుంటే...
# ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు
## ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్

ఢిల్లీ: హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హోర్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.

## మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి..
## మెటాకు కేంద్రం అల్టిమేటం

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను ఫేస్‌బుక్‌లో కొద్దిసేపు తొలగించిన ఘటనపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కు కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల గడువు విధించినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# అమరావతే ఏపీ ఆత్మగౌరవం..

అమరావతి: అమరావతి వేదికగా జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల ఆత్మగౌరవం అమరావతిలోనే ప్రతిబింబిస్తున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. ఈరోజు రాజధాని పనుల పురోగతిని దగ్గరుండి పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మూడు రాజధానుల పేరుతో సమయాన్ని వృథా చేస్తూ ప్రజలను మోసగించారని అనిత తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రూపుదిద్దుకుంటున్న అద్భుతమైన నిర్మాణాలను ప్రజాప్రతినిధులతో పాటు సామాన్య ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపునిచ్చారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతుల త్యాగాలు మరవలేనివని గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో 'వాక్ టూ వర్క్' అనే వినూత్న కాన్సెప్ట్‌తో సెక్రటేరియట్, హెచ్ఓడీ భవనాలను నిర్మిస్తున్నారని, నివాస సముదాయాల నుంచి నడుచుకుంటూ వెళ్లి పనిచేసుకునేలా ఆధునిక వసతులతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు.

## అక్టోబర్‌లో నోటిఫికేషన్..
## డిసెంబర్‌లో పరీక్షలు డీఎస్సీపై నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' (టెట్) నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెట్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీ ప్రకారమే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకు తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..
# డయల్ 112తో అన్ని సేవలు

హైదరాబాద్: తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరింత విస్తృతంగా వినియోగించి అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో
# రేవంత్ కుమ్మక్కయ్యారా?
## హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్: కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకునేందుకు సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీల కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆ అనుమతులతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా మళ్లీ సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

## విశాఖలో పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్
# ఎక్సలెన్స్‌కు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

గొప్ప సంస్థగా ఎదుగుతుందని ఆయన ఆకాంక్షించారు. బుధవారం విశాఖపట్నంలో 'పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' శంకుస్థాపన కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ అకాడమీ కేవలం ఒక భవనం కాదని, భావి భారత ఛాంపియన్లకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఈ అకాడమీ ఏర్పాటు వెనుక ఉన్న స్ఫూర్తిదాయక నేపథ్యాన్ని లోకేశ్ వివరించారు. "పీవీ సింధు తన హృదయానికి దగ్గరైన ఒక కలతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఒక బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మించాలనే తన ఆశయాన్ని పంచుకున్నారు. కానీ, మన ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉన్నదాని కంటే గొప్పగా ఆలోచించమని సవాల్ విసురుతారు. ఆయన సింధుతో 'కేవలం బ్యాడ్మింటనే ఎందుకు? అంతకు మించి ఆలోచించు. వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్న పిల్లలందరికీ శిక్షణ ఇచ్చే ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మించు' అని ప్రోత్సహించారు. ఈ రోజు మనం చూస్తున్న ఈ బృహత్ కార్యం ఆ దార్శనికతకు ప్రతిరూపం" అని లోకేశ్ తెలిపారు. ఇది కేవలం ఒక సౌకర్యం నిర్మించడం కాదని, ఒక వారసత్వాన్ని నిర్మించడం అని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, చదువుతో పాటు క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. "తరగతి గది జ్ఞానాన్ని నిర్మిస్తే, క్రీడా మైదానం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అందుకే రాష్ట్రంలోని పాఠశాలల్లో శనివారాలను 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. విద్యార్థులకు నచ్చిన క్రీడను ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చి, వారికి అవసరమైన క్రీడా పరికరాలను అందిస్తున్నాం" అని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, గౌరవం, ఓటమిని ఎదుర్కొనే ధైర్యాన్ని నేర్పుతాయని, అందుకే ప్రతి బిడ్డ ఒక క్రీడ ఆడాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో సైబర్ సిటీ నిర్మిస్తున్నప్పుడు చాలా మంది సందేహాలు వ్యక్తం చేశారని, కంప్యూటర్లు కడుపు నింపుతాయా అని ప్రశ్నించారని లోకేశ్ గుర్తుచేశారు. "కానీ ఆ ఒక్క భవనం హైదరాబాద్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికింది. అదేవిధంగా, ఈ అకాడమీ కూడా ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో ఒక విప్లవాత్మక మార్పునకు ఉత్ప్రేరకంగా నిలుస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ దత్తాత్రేయకు 18 నెలల గడువు విధిస్తూ, 2028 మే నాటికి రిబ్బన్ కటింగ్ ఉండాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం గొప్ప విద్యార్థులు, పరిశ్రమలకే కాకుండా, గొప్ప క్రీడాకారులను తయారుచేసే గమ్యస్థానంగా మార్చడమే తమ కల అని లోకేశ్ అన్నారు. "ఈ అకాడమీ గేట్ల నుంచి ఒకనాడు ఆశతో అడుగుపెట్టిన చిన్నారి, కొన్నేళ్ల తర్వాత ఒలింపిక్ స్టేడియంలో మన మువ్వన్నెల జెండాను మోస్తుంది. ఆ ప్రయాణం ఇక్కడే ప్రారంభమైందని మనమందరం గుర్తుంచుకుంటాం. 'సింధు చేయగలిగితే, నేను కూడా చేయగలను' అని ప్రతి బిడ్డ నమ్మాలి" అని పిలుపునిచ్చారు. విశాఖను ఎంచుకున్నందుకు సింధుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## రూ.9.50 లక్షల కోట్ల
## భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో
# రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన రాజకీయంగా, అభివృద్ధి పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఉదయం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు కీలక ప్రాజెక్టులకు తక్షణమే అటవీ, పర్యావరణ క్లియరెన్స్ ఇచ్చి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్న ఈ సమావేశం అనంతరం, సీఎం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ కానున్నారు. గోదావరి-కృష్ణా నదీ జలాల పంపిణీ, ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న జల వివాదాలు, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్చించనున్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో భేటీ కానున్నట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మంత్రివర్గ కూర్పును విజయవంతంగా కొలిక్కి తెచ్చిన హైకమాండ్, ఇప్పుడు తెలంగాణలో కూడా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణపై దృష్టి సారించింది. రాజీనామా బెదిరింపులకు వెనక్కి తగ్గకుండా కర్ణాటకలో ప్రయోగించిన 'కఠిన వైఖరి' ఫార్ములానే తెలంగాణలోనూ వర్తింపజేసి, మంత్రిపదవుల ఆశావహుల అసంతృప్తులకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. ఈ భేటీ తర్వాత తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఏఐసీసీ నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో
# విద్యా రంగానికి పెద్దపీట..

మొదటి పేజి తరువాయి

2026-27 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఎన్.మారీ విల్సన్ ప్రకటించారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం 'పెరుంతలైవర్ కామరాజర్ మోడల్ స్కూల్స్' పేరుతో ఆధునిక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యతో పాటు భోజనం, వసతి, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారు. ఈ పథకానికి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.125 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు 'సూపర్ క్లీన్.. సూపర్ క్యాంపస్' పథకం కింద రూ.129 కోట్లు కేటాయించారు. తొలి దశలో 10 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఉన్నత విద్యనభ్యసించేవాళ్లకు 'వెత్రి ల్యాప్‌టాప్ పథకం' కింద ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసేందుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే అవగాహన కార్యక్రమాలకు రూ.7 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకానికి రూ.560 కోట్లు కేటాయించింది. పెళ్లి రోజు వధువుకు ఎనిమిది గ్రాముల బంగారు నాణెం, పట్టు చీర అందించే పథకానికి రూ.812 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర అప్పులు గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయని మంత్రి తెలిపారు. అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు
# ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

## కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

## తెలంగాణ, మహారాష్ట్రల మధ్య
# సమావేశం ఏర్పాటు చేయాలి

హైదరాబాద్: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి , రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి జల్‌శక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి గారితో సమావేశమయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్‌శక్తి శాఖకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రి గారికి వివరించారు. జబ్రూ=ూ అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని తెలిపారు. ముంపులో 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని చెప్పారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా అవసరమైన నీటి సరఫరా సాధ్యం కాదని, అందువల్ల 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ని ముఖ్యమంత్రి కోరారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరా వల్ల విద్యుత్ వినియోగ భారం తగ్గుతుందని వివరిస్తూ, ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటి వసతి ఏర్పడుతుందని వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి ముఖ్యమంత్రి కి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, వేం నరేందర్ రెడ్డి గారు, డాక్టర్ మల్లు రవి గారు, రామసహాయం రఘురాంరెడ్డి గారు, పోరిక బలరాం నాయక్ గారు, గడ్డం వంశీకృష్ణ గారు, డాక్టర్ కడియం కావ్య గారు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి గారు, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ గారు, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ. శ్రీధర్ గారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు పర్యావరణ
## అనుమతులను వెంటనే మంజూరు చేయాలి

ఢిల్లీ: పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ తో సమావేశమయ్యారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి ని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను ఖర్చు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని, ఫలితంగా ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని కేంద్ర మంత్రికి వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, వేం నరేందర్ రెడ్డి గారు, డాక్టర్ మల్లు రవి గారు, రామసహాయం రఘురాంరెడ్డి గారు, పోరిక బలరాం నాయక్ గారు, గడ్డం వంశీకృష్ణ గారు, డాక్టర్ కడియం కావ్య గారు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి గారు, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ గారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీఎస్‌డీపీలో అప్పుల వాటా 36.50% తగ్గిస్తాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అప్పుల వాటా జీఎస్‌డీపీలో 36.20%గా ఉంది. 2014-19 మధ్య సగటున 28.37% ఉంది. దాంతో పోలిస్తే జీఎస్‌డీపీలో అప్పుల నిష్పత్తి 2019-24 మధ్య సగటున 5.46% పెరుగుతూ వచ్చింది. 2024 తర్వాత ఇది 2.37% పెరిగింది. పాత ప్రభుత్వం అనేక ఆర్థికభారాలు, పెండింగ్ బిల్లులు ఈ ప్రభుత్వంపై ఉంచి వెళ్లిపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. ఆ బిల్లులు చెల్లించడంతో పాటు జీతాలు, పింఛన్ల వ్యయం స్థిరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. రాబోయే రోజుల్లో జీఎస్‌డీపీలో అప్పుల వాటా తగ్గిస్తాం. రాష్ట్ర సొంత రాబడిలో జీతాలు, పింఛన్ల వ్యయం ఏపీలో 2023-24 నాటికి 109% ఉంది. దాన్ని 95%కు తీసుకొచ్చాం. కర్ణాటకలో 28%, కేరళలో 68%, తమిళనాడులో 49%, తెలంగాణలో 44% మాత్రమే ఉంది. రెవెన్యూ లోటు గ్రాంట్లు కూడా పాత ప్రభుత్వం ముందే వాడేసింది. అందువల్ల ఇప్పుడు ఆ గ్రాంట్లు రావట్లేదు. కొత్త ఆర్థిక సంఘమూ సిఫార్సు చేయలేదు. వైకాపా సర్కార్‌లో సగటున ఏడాదికి రూ.10,198 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంటు కేంద్రం నుంచి వస్తే.. ఇప్పుడు అది రావడం లేదు. 'ఆర్థిక ఇబ్బందులున్నా ఈ రెండేళ్లలో పేదలకు రూ.1,49,401 కోట్లు సంక్షేమం రూపంలో ఇచ్చాం. ఎన్నికల్లో హామీ ఇచ్చినదానికి మించి సంక్షేమం అమలుచేస్తున్నాం. రాష్ట్రంలో ఎప్పుడూ ఇంత మొత్తంలో సంక్షేమం కోసం ఖర్చుచేయలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'ఉద్యోగులకు రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించాం. ఇతర బకాయిలు రూ.19,357 కోట్లు ఇచ్చేశాం. కేంద్ర ప్రాయోజిత పథకాలకు పెండింగ్‌లో ఉన్న రూ.8,695 కోట్లు రాష్ట్రం చెల్లించింది. కేంద్రవాటా నిధులు కలిపి ఈ రెండేళ్లలో రూ.45,138 కోట్లు ఖర్చుచేశాం. వివిధ కేటగిరీల్లో 30,607 ఉద్యోగాలు ఇచ్చాం' అని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆయన మంగళవారం సచివాలయంలో శ్వేతపత్రం 2024-26 ప్రగతి నివేదికగా విడుదల చేసి విలేకర్లతో మాట్లాడారు. వివరాలు ఇవీ... '2024 నాటికి ఏపీ అప్పు రూ.9.74 లక్షల కోట్లు. రాష్ట్రం అప్పులను భరించలేని పరిస్థితికి చేరిందని 2023-24 నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. రాష్ట్రం దివాలా తీసిందని వడ్డీలు పెంచేశారు. రాష్ట్రాన్ని బయటకు తీసుకువచ్చేందుకు నాలుగు మార్గాలు ఎంచుకున్నాం. పెండింగ్ బిల్లుల చెల్లింపు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి సంక్షేమం అమలుచేయడం, అభివృద్ధి, పెట్టుబడులపై దృష్టి సారింపు, మంచి పాలన. రాష్ట్రంలో 370 రుణాలు రూ.1.50 లక్షల కోట్ల మేర ఉండగా వాటిపై వడ్డీ తగ్గించేలా చూసి ఏడాదికి రూ.1,100 కోట్లు ఆదా చేశాం. ఈ అప్పు తీరేనాటికి రూ.8,269 కోట్లు ఆదా అవుతుంది. వడ్డీ ధరలు అప్పట్లో సగటున 9.9% ఉంటే ఇప్పుడు సగటున 9.1%కి తగ్గించగలిగాం. ఆర్థిక సంఘం గ్రాంట్లు పెండింగులో ఉంచితే రూ.3,142 కోట్లు చెల్లించేశాం. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు రూ.7,404 కోట్లు పెండింగులో ఉన్నవి ఇచ్చేశాం. 2019-24 మధ్య ఖర్చు చేసిన దాంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో గత రెండేళ్లలో ఒకటిన్నర రెట్లు అధికంగా మూలధన వ్యయం పెంచాం. రాష్ట్రంలో 2019-20 మధ్య రూ.17,598 కోట్లు, 2023-24లో రూ.24,061 కోట్లు, 2024-25లో రూ.21,173 కోట్లు మూలధన వ్యయంగా ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.32,005 కోట్లు ఖర్చుచేస్తున్నాం. దక్షిణాదిలో ఏపీయే మూలధన వ్యయం తక్కువ చేస్తోంది. ఈ ప్రభుత్వం పెంచుతోంది. 43 లక్షల మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ.19,100 కోట్లు ఇచ్చాం. అన్ని ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలకు రూ.204 కోట్లు ఖర్చుచేశాం. రూ.106 కోట్లతో కొత్త ఎస్సీ సంక్షేమ వసతిగృహాలు నిర్మిస్తున్నాం. బీసీ లబ్ధిదారులు 118 లక్షల మందికి రూ.32,534 కోట్లు ఇచ్చాం. 17 లక్షల మంది మైనారిటీలకు రూ.4,856 కోట్లు ఇచ్చాం. గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల్లో అత్యధిక రుణాలు వినియోగించుకోవడంలో ఏపీ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచింది. 35,934 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు రుణసౌలభ్యం కల్పించాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఏడాదికి ఆదాచేస్తున్న మొత్తం రూ.30వేల కోట్లు.

పెట్టుబడులతో రాబడి పెరుగుదల

రాష్ట్రంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నాం. 20 లక్షల మందికి ఉపాధి వస్తుంది. ప్రస్తుతం రూ.11.37 లక్షల కోట్ల పెట్టుబడులు పట్టాలకెక్కాయి. వీటితో 10 లక్షల ఉద్యోగాలు వస్తాయి. దీనివల్ల ఒకటి రెండేళ్లలో రూ.3.75 లక్షల కోట్ల అదనపు స్థూలవిలువ రాష్ట్రానికి దక్కుతుంది. ఆరేడేళ్లలో ఇది రూ.39.78 లక్షల కోట్లుగా ఉంటుంది. ఏడాదికి రూ.50వేల కోట్ల ఆదాయం పెరుగుతుంది. రూ.29,400 కోట్ల రెవెన్యూ రాబడి

కుటుంబానికైనా, సంస్థకైనా, ప్రభుత్వానికైనా నాయకత్వం ముఖ్యం. ఒక లీడర్ వస్తే విధ్వంసం జరగొచ్చు. మరో లీడర్ వస్తే వికాసం జరగొచ్చు. నాయకుడు బాగుంటే ఆకాశమే హద్దు. ప్రధాని మోదీ, నేను, పవన్‌కల్యాణ్ కలిసి పనిచేశాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం సహకరించింది. వారు చేయూత ఇస్తే సరిపోదు. దాన్ని ఎలా అందిపుచ్చుకోగలిగామన్నది ముఖ్యం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుకు తగ్గ కసరత్తు చేసి కేంద్ర సాయాన్ని అందిపుచ్చుకుంది' అని సీఎం చెప్పారు.

## ఏ టి ఏ 19వ మహాసభల ముగింపు వేడుకల్లో యం. వి. గోనా రెడ్డికి ఘనంగా ఆత్మీయ సన్మానం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఏ టి ఏ 19వ మహాసభల ముగింపు వేడుకల సందర్భంగా తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ ఇండియా చాప్టర్ చైర్మన్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ యం. వి. గోనా రెడ్డికి ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు.తెలుగు సమాజానికి, విద్యా వికాసానికి , సామాజిక అభివృద్ధికి ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించి, ఏ టి ఏ ,టి డి ఎఫ్ ప్రతినిధులు ఆయనను వేదికపై ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యం. వి. గోనా రెడ్డి మాట్లాడుతూ "సముద్రాలు దాటినా మన తెలుగుదనాన్ని, ఆత్మీయతను గుండెల్లో పదిలపరుచుకున్న ఎన్ఆర్ఐ సోదరసోదరీమణుల మధ్య ఈ సన్మానం స్వీకరించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ గౌరవాన్ని అందించిన ఏ టి ఏ ఀ టి డిఎఫ్ నిర్వాహకులకు, కార్యవర్గానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ఆత్మీయ పురస్కారం నాకు మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని ఇచ్చింది. ఇదే ఉత్సాహంతో తెలంగాణ ప్రాంత సుస్థిరాభివృద్ధి, విద్యా రంగ పరిపుష్టి కోసం రాబోయే రోజుల్లో మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను."

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాలను కుల్చడం అంటే దళిత వర్గాల మీద దాడి చేయడమే.

కాంట్రాక్టర్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

మాస్ జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్ ,ఉపాధ్యక్షులు కత్తుల తులసీదాస్ నల్లగొండ నియోజకవర్గం కన్వీనర్ చింత శివరామకృష్ణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . ఎన్ హెచ్ 565 హైవే విస్తరణలో భాగంగా రోడ్డు వెడల్పు చేస్తము అనే సాకు తో గత 30 సంవత్సరాల నుండి దళిత బహుజనలు కలిసి బైపాస్ జంక్షన్ బుద్ధ గార్డెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , డాక్టర్ బాబు జగజీవన్ రావు విగ్రహాలను ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూన్నారు. అట్టి విగ్రహాలను ఎవ్వరికి తెలియకుండా కమిటీకి ఎలాంటి సమాచారం అందివ్వకుండా, అధికారులకు సైతం తెలియకుండా, కొందరు స్థానిక అగ్రకుల రాజకీయ నాయకులు జీర్ణించుకోలేక కాంట్రాక్టర్ తో చెప్పడడం జరిగింది. ఆ కాంట్రాక్టర్ అతి ఉత్సాహంతో, మహానుభావుల విగ్రహాలు అంటే చిన్న చూపుతో, ఓర్వలేక ,దళితులు ఏం చేస్తారు లే అనే చులకన భావంతో ప్రభుత్వ అధికారులకు తెలియకుండా భుద్ధ గార్డెన్ను ద్వ0షం చేయడం జరిగింది. ఇట్టి ధ్వంసం నీ ఖండిస్తూ నలగొండ అంబేద్కర్ భవన్లో కత్తుల జగన్ గారి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ దళిత మేధావులు అయినా డాక్టర్, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గార్ల ఆశయ సాధన కోసం కృషి చేయాల్సింది పోయి వారి విగ్రహాలను కూల్చడం అంటే దళిత వర్గాల మీద దాడి జరిగినటె అనీ భావిస్తున్నాం. ఈలాంటి అహంకారపూరిత చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలీ అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కాంట్రాక్టర్ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ కాంట్రాక్టు సపోర్ట్ చేసిన అధికార అగ్రకుల నాయకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అగ్రకుల నాయకులకు వందల ఎకరాలు ఉండొచ్చు కానీ దళిత మేధావి అయిన విగ్రహాలకు ఐదు గంటలకు భూమి కేటాయిస్తే అది ఓర్వలేక దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి కుమార్తె అయిన మీరా కుమారి గారి చేతుల మీదుగా ఎంతో ఘనంగా విగ్రహాలు ఆవిష్కరణ చేసుకున్నామని మరి అదే గవర్నమెంట్ లో ప్రభుత్వంలో తిరిగి విగ్రహాలను కూల్చివేసే కుట్ర జరుగుతుందని దీనిని మానుకోవాలని లేని పక్షంలో జిల్లాలో ఉండబడిన దళిత బహుజనలను కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తీవ్రంగా ఖండించారు. అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై అతనికి సహకరించిన వారిపై చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, ఉపాధ్యక్షులు కత్తుల తులసీదాస్, వట్టపు శ్రవణ్, నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ చింత శివరామకృష్ణ, పెరిక రమేష్ ,భాషపాక హరికృష్ణ ,మాతంగి లింగస్వామి, బీపంగి యాదయ్య ,బొజ్జ వెంకన్న, కత్తుల సహదేవ్ ,బొజ్జ దేవయ్య బొజ్జ నాగయ్య, బీపంగి చంటి, తదితరులు పాల్గొన్నారు

## ఒంగోలు నగరంలో జరుగు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. స్థానిక నల్గొండ పట్టణంలోఎం ఈ ఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లె పాక వెంకన్న పాల్గొని మాట్లాడారు.ఆగస్టు 8న ఒంగోలులో జరిగే ఎంఈఎఫ్ జాతీయ మహాసభలకు ప్రతి మాదిగ ఉద్యోగి పాల్గొని జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జాతి కొరకు జరిగే చరిత్ర రత్నమైన ఎన్నో విజయాలను జాతి కొరకు సాధించిన మాన్యశ్రీ కృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్ ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్నాక సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లంకపల్లి నాగేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గట్టు మల్లన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైవిఆర్ భార్గవ్ ,రాష్ట్ర నాయకులు ఆర కంటి వెంకన్న , రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి , గురుకుల రాష్ట్ర అధ్యక్షులు గాదె లింగస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉదరి వెంకటేశ్వర్లు,జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ చింత యాదగిరి.జిల్లా ట్రెజరర్ పందు గోపాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు చింత ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వాల ప్రాధాన్యత కావాలి

ఖమ్మం జిల్లాలో మూడు ఎస్టీ నియోజకవర్గాల ఏర్పాటుకు అవకాశం -- టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సేవలను ప్రశంసించిన నరేష్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 5 : ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వాలు అత్యధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ట్రైబల్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర నరేష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో జనాభా పెరుగుదల, గిరిజనుల ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఖమ్మం జిల్లాలో భవిష్యత్తులో మూడు ఎస్టీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గిరిజనుల జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 7.5 శాతం రిజర్వేషన్‌ను 14 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే గిరిజనులకు సంబంధించిన చట్టాలు, అటవీ హక్కుల చట్టం, భూసంరక్షణ నిబంధనలు పకడ్బందీగా అమలు కావాలని కోరారు. గిరిజనుల హక్కులను పరిరక్షించడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సేవలను అజ్మీర నరేష్ కుమార్ ప్రత్యేకంగా కొనియాడారు. గిరిజన ప్రజల సమస్యలను శాసనసభలో సమర్థంగా ప్రస్తావిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న ప్రజా నాయకుడిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గుర్తింపు పొందారని అన్నారు. వైరా నియోజకవర్గంలో గిరిజన గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజనుల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.జిల్లా సదస్సులో తెలంగాణ ట్రైబల్స్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,రామారావు,సీపీఎం వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రం నాయక్, బాలాజీ నాయక్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సంక్షేమం, విద్యాభివృద్ధి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

సింగరేణి మండల మైనారిటీల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే -- త్వరితగతిన పరిష్కారానికి హామీ




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి): లోకల్ గైడ్, ఆగష్టు 5 : సింగరేణి మండలంలోని మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలో మైనారిటీలకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మైనారిటీ కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సింగరేణి మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ హనీఫ్, సింగరేణి గ్రామ 5వ వార్డు సభ్యుడు ఎండీ యాకుబ్ అలీ, నాయకులు ఆదేర్ల రాములు, ధారావత్ వినోద్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కా,,యానాల మల్లారెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమిద్దాం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. కామ్రేడ్ యానాల మల్లారెడ్డి అందించిన స్ఫూర్తితో దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమించాలని సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి లు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతు-కూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ యానాల మల్లారెడ్డి 24 వ వర్ధంతి సందర్భంగా ఊట్కూరు గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి గ్రూప్ మీటింగ్ పెట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ..పోలీస్ పటేల్ కుమారుడుగా అగ్రకుల, ధనిక రైతు కుటుంబంలో పుట్టిన యానాల మల్లారెడ్డి పిడితుల పక్షాన నిలబడి పోరాటం చేశాడని అన్నారు. నిజాం నిరంకుశ విధానాలకు, అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నకిరేకల్ తాలుకా ఉద్యమానికి వెన్నెముకగా పనిచేశాడని అన్నారు. బాంచెన్ దొర నీ కాల్మొక్కుతా అన్న చేతులతోనే బందూకులు అందించి నిజాం సైన్యాన్ని తరిమికొట్టారని అన్నారు. ఊట్కూరు మల్లారెడ్డి అంటే దొరలకు, పటేల్ సైన్యానికి చేమటలు పట్టేవని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన సీపీఐ, సీపీఎం రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి సరైన విప్లవ పంథా వైపు నిలబడినాడని అన్నారు. రాజ్య నిర్బంధం ,శత్రు దాడులను ఎదుర్కొని నమ్మిన ఆశయం కోసం తన చివరి మజిలీ వరకు దోపిడీపై తిరుగుబాటు జెండ ఎత్తాడాని పేర్కొన్నారు. వర్గపోరాటంలో రైతు-కూలీ సంఘాల పాత్ర ఎలా ఉండాలో ఆచరించి నిరూపించాడని అన్నారు. ముఖ్యంగా నిర్బంధం సమయంలో మల్లారెడ్డి చూపిన తెగువను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మల్లారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో దోపిడీ, పీడన, అసమానతలను అంతమొందించే వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. భూమిలేని నిరుపేదలకు దున్నేవానికి భూమి కావాలని ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేసి వందలాది ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకి దక్కిందని అన్నారు. మల్లారెడ్డి స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందని మండిపడ్డారు. ప్రజలపై పన్నుల భారం వేసి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చిన ఘనుడు మోడీ అని ఏద్దేవా చేశాడు. రైతు నల్లచట్టాలు, కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా వ్యతిరేక చట్టాలతో నాజీ హిట్లర్ పాలనను బీజేపీ కొనసాగిస్తుందని మండిపడ్డారు. మోడీ ఫాసిస్ట్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేముల శంకర్, గ్రామ పార్టీ కార్యదర్శి రావుల లింగయ్య, ఏ.ఐ.కే.ఎం.ఎస్ సహాయ కార్యదర్శులు సిలువేరు జానయ్య, అంబటి కృష్ణమూర్తి,అంబటి నరసయ్య పి.వై.యల్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు వెంకన్న, జిల్లా నాయకులు అంబటి మహేష్, పిట్టల అనిల్, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్,నాయకులు మోజెష్, ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతల ప్రభాకర్, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవే పరమ పూజ... భక్తి భావంతో సేవలందిస్తున్న కుసుమ సుమలత బృందం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 5 : ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి కుసుమ సుమలత ఆధ్వర్యంలోని శ్రీవారి సేవా బృందం తిరుమలలో భక్తి, సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీవారి సేవ కార్యక్రమంలో టీం లీడర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కుసుమ సుమలత, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి వెళ్లిన భక్తులు ఆలయ పరిసరాల పరిశుభ్రత, క్యూలైన్లలో భక్తులకు మార్గదర్శనం, వృద్ధులు, మహిళలు, చిన్నారులకు సహాయం, అన్నప్రసాదం పంపిణీ, భక్తులకు అవసరమైన సమాచారాన్ని అందించడం వంటి పలు సేవా కార్యక్రమాల్లో నిస్వార్థంగా పాల్గొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో సేవలను అందిస్తూ శ్రీవారి అనుగ్రహాన్ని పొందడం తమ అదృష్టమని సేవకులు తెలిపారు.టీం లీడర్ కుసుమ సుమలత మాట్లాడుతూ, శ్రీవారి సేవలో పాల్గొనడం ప్రతి భక్తుడికి ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి అని, సేవ ద్వారా వినయం, క్రమశిక్షణ, మానవత్వం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. తిరుమలలో సేవ చేసే అవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో కుసుమ నాగరాజు, కుసుమ రమేష్, కుసుమ రమ, కోడి వీరబాబు, చల్లా శ్రీనివాస్, లక్కీశెట్టి దివ్య, మోర విజయలక్ష్మి, గొట్టుపర్తి పార్వతి, కొల్లిపాక జ్యోతి, ముత్యాల మమత, పొట్ల జయశ్రీ భక్తి శ్రద్ధలతో పాల్గొని శ్రీవారి సేవలో తమ వంతు సేవలను అందించారు.శ్రీవారి సేవలో ఖమ్మం జిల్లా భక్తులు చూపుతున్న సేవా తపన పలువురికి ఆదర్శంగా నిలుస్తుండగా, కుసుమ సుమలత నాయకత్వంలో ఈ బృందం మరెంతో మందిని సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తోందని స్థానికులు అభినందించారు.

## పైప్‌లైన్ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని





లోకల్ గైడ్ ఆగస్టు 05 మహబూబాబాద్ మహబూబాబాద్ పట్టణంలో రైల్వే స్టేషన్ నుంచి =ుజ బస్టాండ్ వరకు జరుగుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను వెంటనే క్రమబద్ధీకరించాలిమహబూబాబాద్: మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి =ుజ బస్టాండ్ వరకు జరుగుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ఆయన మున్సిపల్ కమిషనర్, ఙజు మరియు సంబంధిత సూపర్‌వైజర్లను కలిసి, పైప్‌లైన్ పనుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

**ప్రధాన సమస్యలు:**

1. నిర్మాణ పనుల కారణంగా రోడ్లపై గుంతలు, బురద, రాళ్లు ఉండటం.2. పాదచారులు, వృద్ధులు, విద్యార్థులు, రోగులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవడం.3. దుమ్ము, ధూళి కారణంగా వ్యాపారులు, వాహనదారులు ఇబ్బందులు పడటం.4. రాత్రి వేళల్లో సరైన లైటింగ్, బారికేడ్లు లేకపోవడంతో ప్రమాదాలకు అవకాశం ఉండటం.ఈ సందర్భంగా మహ్మద్ ఫరీద్ మాట్లాడుతూ, "రైల్వే స్టేషన్ నుంచి =ుజ బస్టాండ్ వరకు ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే పనులను క్రమబద్ధీకరించి, రోడ్లను పునరుద్ధరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి" అని అధికారులను కోరారు.అలాగే పనులు పూర్తయిన వెంటనే రోడ్లను పునరుద్ధరించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు, హెచ్చరిక సైన్‌బోర్డులు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మహ్మద్ ఫరీద్ గారు తెలిపారు.

## వనంపల్లి గ్రామంలో స్మశానవాటిక స్థలం 6 ఎకరాలు కబ్జా... కోరల్లో...








లోకల్ గైడ్ న్యూస్ 04 కొందుర్గ్..జిల్లేడు చౌదరిగూడ మండలం,లోని వనంపల్లి గ్రామంలో దాదాపు ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని చుట్టు ప్రక్కల వారు ఆక్రమణలకు పడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు గ్రామ సర్వే నంబర్ 5 కు చెందిన స్మశానవాటిక భూమిని కొందరు కబ్జా చేసిన సంఘటన ఏళ్లుగా గ్రామస్తులను తీవ్రంగా కలచివేస్తోంది. ఈ భూమి 7.27 గుంటలు ఉండగా, దాదాపు 6 ఎకరాల మేర అక్రమంగా ఆక్రమించుకున్నారు. అంతేకాకుండా ప్రజల అంత్యక్రియలం సమయంలో తీవ్ర ఉన్నందుకు గురిచేస్తునారు వారి పూర్వీకుల బొందలను మరియు సమాధులనుచదును సైతం తొలగిస్తూ బొందల భూమిని కబ్జా చేయడం మరి మరి సిగ్గుచేటు స్మశానవాటిక ప్రజల పవిత్ర స్థలం. అక్కడి సమాధులను ధ్వంసం చేయడం మానవత్వానికి, సంస్కృతికి విరుద్ధం.గ్రామస్తులు ఈ దారుణాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ శాఖ, మండల, జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కానీ అధికారుల వ్యవహారం పేపర్లో ఫిర్యాదులు అందుకోవడం వరకే పరిమితమైంది. ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి ప్రజలను గురిచేస్తోంది గ్రామస్తులు రెవెన్యూ ప్రభుత్వ అధికారులను పలుమారు కోరుతూ..కబ్జాలో ఉన్న వారిని వెంటనే తొలగించి, సమాధులను పునరుద్ధరించి, స్మశానవాటికను పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు త్వరగా చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత జటిలమై మరింత గొడవలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు...

లోకల్ గైడ్ — LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy — ద్విభాషా దినపత్రిక



## మరణించిన ఉపాధ్యాయుడు మహమ్మద్ అఫ్జల్ కుటుంబానికి రూ.67,000 ఆర్థిక సహాయం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహమ్మద్ అఫ్జల్ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ టీఎస్పీటీఏ ఉర్దూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నుంచి సేకరించిన రూ.67,000 నగదు విరాళాన్ని జమ్మేతుల్ ఉలుమాయే హింధ్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఎహ్సానుద్దీన్ ఖాస్మీ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మౌలానా ఎహ్సానుద్దీన్ ఖాస్మీ మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక, మానవీయ బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలవడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహమ్మద్ అఫ్జల్ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ఉదారంగా విరాళాలు అందించిన ఉర్దూ మీడియం ఉపాధ్యాయులందరినీ ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సహాయం ఆ కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మౌలానా అక్బర్, టీఎస్పీటీఏ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.గఫూర్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. షాహిన్ తయ్యబ్,ఉర్దూ ఉపాధ్యాయులు హుసాముద్దీన్, బియభాని, అయూబ్ ఖాన్, బషారత్ అలీబఖర్, జలాల్ తదితరులు పాల్గొన్నారు.టీఎస్పీటీఏ ఉర్దూ ఉపాధ్యాయ సంఘం చేపట్టిన ఈ మానవతా కార్యక్రమాన్ని పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## సహకార సంఘాల పై రవాణా చార్జీల భారం ఎత్తివేసి రైతుల పై భారం పడకుండా చూడాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.సహకార సంఘాలపై రవాణా శాఖల భారతివేసి రైతులపై భారం పడకుండా చూడాలని రైతు సంఘము జిల్లా అధ్యక్షకార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు లు డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సహకార సంఘాలకు రవాణా చార్జీలు లేకుండా యూరియా సప్లయ్ చేసేవారని కానీ 2026జూలై నెల నుండి మార్క్ ఫెడ్ వారు రవాణ చార్జీలు సహకార సంఘాలు భరించాలని నిర్ణయించిన్నారన్నారు .ఈ నిర్ణయశీ ప్రకారం గోదాం నుండి దూరాన్ని బట్టి రవాణా చార్జీలు బస్తా యూరియా పై 20/నుండి 60 రూపాయల వరకు లారీ కిరాయిలు సహకార సంఘాలు చెల్లించి రైతుల దగ్గర వసూలు చేసుకోవాలని మార్క్ ఫెడ్ వారు ప్రకటించారు., ఈ ఖర్చులు రైతుకు అధనంగా ఒక బస్తా యూరియా ధర అమ్మకం 270 రూపాయలు ం రవాణా ఛార్జిలు 20రూపాయల నుండి 60 రూపాయల వరకు ధర పెరుగుతుంది. ఈ పద్ధతి దురాన్ని బట్టి సహకార సంఘాలు ఒక్కొక్క సొసైటీ వేరు వేరు ధరలకు లారీ కిరాయిని బట్టి అమ్మడం జరుగుతోంది. ఈనిర్ణయం తో.. సొసైటీలు యూరియా అమ్మకాలు రాష్టం మొత్తం ఆపినారు. అందులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో అమ్మకాలు ఆగినవి. దీనితో రైతులు యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సహకార సంఘాలపై రవాణా చార్జీల భారం ఎత్తి వేసి సహకార సంఘాల్లో యూరియ అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

### సీల్ ల్యాబ్ రీటారీస్ కంపెనీలో ఘోర ప్రమాదం

## గ్యాస్ లీక్ తో ముగ్గురి దుర్మరణం ఇద్దరి పరిస్థితి ఆందోళన కరం

కంపెనీలో ఇది రెండో సారి ఘటన

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

కంపెనీ ముందు పార్టీలు,సంఘాల ధర్నా



నారాయణపేట ఆగస్టు 5:నారాయణపేట జిల్లా కృష్ణ మండల సరిహద్దు లోని కర్ణాటక రాష్ట్రం కడే చూరు ఇండస్ట్రియల్ ఏరి యాలో మంగళవారం అర్ధ రాత్రి ఒక ఫార్మా కంపెనీ లో గ్యాస్ లీక్ కావడంతో ఘోర ప్రమాదం జరిగింది.లీక్ అయిన గ్యాస్ ను పీల్చుకో వడంతో అక్కడ పని చేస్తు న్న ముగ్గురు కార్మికులు మృతి చెందారు.మరో ఇద్ద రి పరిస్థితి ఆందోళన కరం గా ఉంది.రాష్ట్ర సరిహద్దు లోని కర్ణాటక లో ని కాడేచు ర్ సీల్ ల్యాబేరేటరీస్ ప్రవై ట్ లిమిటెడ్ కంపెనీ అర్ధరాత్రి రియాక్టర్ నుండి గ్యాస్ లీకు అయ్యి వాసనా రావడం తో ఐదుగురు తీవ్ర అస్వస్థకు గురి అయ్యారు, అందులో ముగ్గురు స్పాట్ లోనే చనిపోయారు, మిగి తా ఇద్దరినీ చికిత్స నిమి త్తం అస్పత్రి కి తరలించా రు, మృతుల్లో తెలంగాణ రాష్ట్ర నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం అలం పల్లి గ్రామానికి చెందిన గణేష్ (కేమిస్ట్ ) బీహార్ కు చెందిన మరో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ సంఘటన తెలుసుకోని బాధిత కుటుంబానికి మద్ద తుగా అనంపల్లి గ్రామస్థ లు బి ఆర్ ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ రామకృష్ణ దని, నర్సిములు, డీలర్ శివరా జ్,తిప్పన్న,జై కర్ణాటక రక్షణ సేన జిల్లా అధ్యక్షులు మల్లికార్జునజల్లప్ప,సైదాపూర్ ఓబిలి అధ్యక్షులు వీరేష్ సజ్జన్,కాడే చుర్ గ్రామ అధ్యక్షులు శరణప్ప, కర్ణాటక చాలాకర్ ఒకపుట రాజు మాడీ వల్, మాజీ రక్షణ సేన అధ్యక్షులు చంద్రు పార్ల, ఉపాధ్యక్ష హుసేనప్ప,నారాయణ పేట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్య క్షులు వెంకట్ రాములు, సీనియర్ నాయకులు దేవరింటి నర్సింహా రెడ్డి, కృష్ణ మండలం అధ్యక్షులు నల్లే నర్సీప్ప, యువ నాయ కులు సంజు గౌడ బాధితు లకు మద్దతుగా కంపెనీ వద్దకుంచేరుకుని ఆందోళన చేపట్టారు. కర్ణాటక డీ ఎస్ పి నాగరాజు బాధితులకు న్యాయం చేకూరస్తామని చెబుతున్నప్పటికి తగ్గకుం డా ఆందోళన కొనసాగించా రు, కంపెనీ ఎండీ వచ్చి చని పోయిన బాధితులు గణేష్ కు కోటి రూపాయలు పరి హారం ఇచ్చే వరకు కదిలే పరిస్థితి లేదని భీస్మించి కూర్చున్నరు, కంపెనీ గేట్ నుండి లోపలికి దూసుకు పోవడానికి గట్టి ప్రయత్నం చేశారు, వీరిని పోలీస్ లు అడ్డుకొని కంపెనీ ప్రతిని ధులతో మాట్లాడిస్తామని వారిని శాంత పరిచారు,

### ఎస్పీ పృధ్విక్ శంకర్ తో చర్చలు..

కాడేచుర్ గ్రామ పెద్ద సిద్ద న్ గౌడ, అలంపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ దని, అనంపల్లి గ్రామ పెద్దలు, జై కర్ణాటక సంఘము ప్రతినిధులు వీరేష్ సజ్జన్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, బాధితుని కి న్యాయం చెయ్యాలని ఎస్పీ తో చర్చలు జరిపారు,లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు 10,000 విలువైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.

.......ఎడ్ల అక్షిత యాదవ్

పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ..



లోకల్ గైడ్ ఆగస్టు 05 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ పద్మ దంపతుల కుమార్తె ఎడ్ల అక్షిత యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనిగపురంగ్గానూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు 10,000 విలువైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శారీరిక మానసిక ఉల్లాసానికి, క్రీడా సామాగ్రి ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, విద్యార్థిని,విద్యార్థులు క్రీడల్లో మండల స్థాయి నుంచి నేషనల్ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో కూడా రాణించి మీ తల్లిదండ్రుల యొక్క ఆశయాల నెరవేర్చాలని ఆయన అన్నారు.. శనిగపురం పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎడ్ల వేణుమాధవ్ దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు..ఈ కార్యక్రమంలో శనిగపురంగ్గానూ ప్రధానోపాధ్యాయులు దాశరధి శ్రీధర్, ఉపాధ్యాయులు వెంకన్న స్వర్ణ మల్లికార్జున్ పర్వతాలు జి వెంకన్న , సింగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలోకేంద్ర ప్రభుత్వం వైఫల్యం



లోకల్ గైడ్ ఆగస్టు 5 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి వంద రోజులలో ధరలు తగ్గిస్తామని ప్రగాల్పాలు పలికిన కేంద్ర బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మార్పు కావాలి అనే నినాదంతో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ 6 నుంచి 14 వరకు జరిగే పాదయాత్ర ప్రచార జాత గోడపత్రికలను అవిష్కరించిన సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించక పోవడం,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో,అసంఘటితరంగ కార్మికులకు పని భద్రత లేక, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెంది న మోడీ ప్రభుత్వం, ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతు,విభజన,విద్వేషరాజకీయాలతో భారత రాజ్యాశీగ మూల సూత్రాలకు తిలోదకాలు ఇచ్చే ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజా ఉద్యమాలతోనే బుద్ధి చెప్పాలని కోరారు మార్పు కావాలి అనే నినాదంతో సిపిఐ చేపట్టిన సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, నాయుకులు మారగాని బాలకృష్ణ, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, దొంతు రాశీమ్మూర్తి, కన్నె వెంకన్న,రామగోని రవి, బొల్లం ఉప్పలయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలే శిశువులకు శ్రీరామరక్ష: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 5:నవజాత శిశువుల ఆరోగ్యం, శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం రిమ్స్ ఆస్పత్రి నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేడియంలో మెడికల్ కళాశాల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నాటికలు, పాటల ద్వారా తల్లిపాల విశిష్టతపై ప్రజల్లో చైతన్యం తెచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని స్పష్టం చేశారు. ముర్రుపాలలో ఉండే యాంటీబాడీలు శిశువుకు అవసరమైన రోగనిరోధక శక్తిని అందిస్తాయన్నారు. కొన్ని గిరిజన గ్రామాలు, తండాల్లో తల్లిపాలు సరిగ్గా రాకపోతే ఆవు పాలు, తేనె వంటివి పట్టిస్తున్నారని, దీనివల్ల శిశువులకు ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పాలు పడని సమయంలో తల్లిబిడ్డల చర్మానికి చర్మం తగిలేలా చేసే 'కంగారూ మదర్ కేర్' వల్ల ప్రకృతి సిద్ధంగా తల్లిపాలు పడతాయని, రిమ్స్‌లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ విషయంలో తల్లితో పాటు భర్త, అత్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. ఐసీఎంఆర్ 'సంకల్ప్' ప్రోగ్రామ్ ద్వారా నవజాత శిశు మరణాల రేటును తగ్గించగలిగామని, మెదడు వికాసానికి బిడ్డ పుట్టిన మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం వారోత్సవాల సందర్భంగా వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.సాధన, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యులు వెంకట్ రెడ్డి, అశోక్, వైద్యశాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల నాయకులతో అదిలాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశం



అదిలాబాదు లోకల్ గైడ్ ఆగస్టు 5:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ --2026 ప్రక్రియలో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న రేషనలైజేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసి, 17న ముసాయిదా జాబితాను ప్రచురిస్తామన్నారు. 17 నుంచి సెప్టెంబరు 16 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించి, అక్టోబరు 19న తుది జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్ఓ, బిఎల్ఏల సమావేశాలు నిర్వహించి, ఆ వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటైజేషన్ జిల్లావ్యాప్తంగా 99.47 శాతానికి చేరిందని, ఇందులో ఆదిలాబాద్ నియోజకవర్గంలో 99.01 శాతం, బోథ్ పరిధిలో వంద శాతం పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్‌డిడి (మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, నకిలీ ఓటర్లు) వివరాలతో పాటు కేంద్రాల పునర్వ్యవస్థీకరణపై వివిధ పార్టీల నేతల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ జగదీశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అతి వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతిన్న రైతులని ప్రభుత్వం ఆదుకోవాలిలిమాజీ మంత్రి జోగు రామన్న



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 5:అతి వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, రాష్ట్ర ఇన్‌చార్జ్ మంత్రిలు రైతుల సమస్యలను పక్కనపెట్టి వారి స్వంత కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు.పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అతి వర్షాలతో పంటలు నీటమునిగి రైతులు తీవ్ర నష్టపోయారని, ఇప్పటికే జొన్న రైతులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యక్రమాలను పక్కనపెట్టి రైతుల ఆవేదనను గుర్తించి వెంటనే స్పందించాలని కోరారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయారని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణమే ఎకరానికి 25వేలు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లేకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.గతంలో జొన్న రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రూ.40 కోట్లను మంజూరు చేసిందని, మరో రూ.100 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉందని కలెక్టర్ తెలిపినట్లు జోగు రామన్న పేర్కొన్నారు. ఆ రూ.100 కోట్లను కూడా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే రైతుల తరఫున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, యూనిస్ అక్బాని, గంద్రత్ రమేష్, చందాల రాజన్న, కుమ్రా రాజు, బట్టు సతీష్, కనక రమణ, ఉమాకాంత్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్క్‌కు కేంద్రం వెంటనే ఆమోదించాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



న్యూఢిల్లీ/వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు05(లోకల్ గైడ్ న్యూస్):రూల్-377 కింద లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య,ఉపాధి కల్పించే ప్రాజెక్టు ఆమోదాన్ని వేగవంతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి,జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రతిపాదించిన మెగా లెదర్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. బుధవారం లోక్‌సభలో రూల్-377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండడంతో ఉపాధి కల్పనకు దోహదపడే కీలక ప్రాజెక్టు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు.స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రభుత్వ గుర్తించిన 120 ఎకరాల్లో తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్(టీఎస్ఎల్ఐపీసీఓ) ఆధ్వర్యంలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థాల లభ్యతతో పాటు ఎఫ్‌డీడీఐ, నిఫ్ట్, గిల్ట్ వంటి సంస్థల సహకారం కూడా అందుబాటులో ఉందని వివరించారు.ఈ ప్రాజెక్టు అమలైతే ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ కేంద్రం నుంచి ఆమోదం రాకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదన్నారు. ఉపాధి కల్పనకు దోహదపడే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, జౌళి శాఖను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

**గోపాలపురం పోలీసుల సూచనలు.. అత్యవసరంగా 1930కు ఫిర్యాదు చేయాలని పిలుపు**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 5:- సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా గోపాలపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్ సెంటెనరీ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏ సందేహం వచ్చినా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సమయానికి స్పందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. "ఆలోచించి స్పందించండి... సైబర్ మోసాలను నివారించండి" అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.

## విద్యార్థుల క్రీడా ప్రోత్సాహానికి చంద్రు ఫౌండేషన్ చేయూత

గేట్ కారేపల్లి ఎంపీపీఎస్‌కు క్రీడా దుస్తుల పంపిణీ -- ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం: ఎంఈవో దుగ్గిరాల జయరాజు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (లోకల్ గైడ్) : లోకల్ గైడ్, ఆగష్టు 5 : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు విద్యా రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గేట్ కారేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) విద్యార్థులకు ఒక జత క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) దుగ్గిరాల జయరాజు, స్థానిక గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధాకు క్రీడా దుస్తులను అందించారు.ఈ సందర్భంగా ఎంఈవో దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతాయని పేర్కొన్నారు. చంద్రు ఫౌండేషన్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.స్థానిక సర్పంచ్ పూసం ఎలయ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రు ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.చంద్రు ఫౌండేషన్ చైర్మన్ భూక్యా వీరన్న మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య, క్రీడలు, ఆరోగ్యం వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి, శంకర్, గేట్ కారేపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ఆనంద్, చంద్రు ఫౌండేషన్ సభ్యులు రవి, వినోద్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
# జనరల్ న్యూస్


## పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ?50 కోట్లు కేటాయింపు

ఉషణపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రూ.32 లక్షలతో నిర్మించిన భవనం, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభంప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్ది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించడమే కాంగ్రెస్ లక్ష్యంప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ )కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని గంగారం, ఉషన్నపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించిన తదుపరి ఉషన్నపల్లి గ్రామంలో ?10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ?32 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ?ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఒకప్పుడు సరైన భవనం లేక, కేవలం 20 మంది విద్యార్థులతో ఉన్న ఉషన్నపల్లి పాఠశాల, నేడు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధుల కృషి వల్ల 56 మంది విద్యార్థులతో కళకళలాడుతుండటం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను 75కి పెంచాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు హెడ్మాస్టర్ సమ్మయ్య, మండల విద్యాధికారి గ్రామ సర్పంచ్ చొరవతో 'సోలార్ విద్యుత్ ప్లాంట్' ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ వాడకం పోను మిగిలిన డబ్బులు నేరుగా పాఠశాల ఖాతాలోనే జమవుతాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నియోజకవర్గంలో విద్యా రంగానికి ఇప్పటివరకు ?50 కోట్ల పైచిలుకు ఖర్చు చేశామని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో గత 10 ఏళ్లలో స్కూల్ భవనాలకు కోటి రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కానీ తమ ప్రభుత్వం రెండేళ్లన్నర కాలంలోనే కాల్వ శ్రీరాంపూర్ మండలంలో స్కూల్ భవనాలు, కాంపౌండ్ వాల్స్ కోసం ?5 నుండి ?6 కోట్లు, కస్తూరిబా పాఠశాల (కేజీబీవీ ) విస్తరణకు ?2.5 కోట్లు మంజూరు చేశామని వివరించారు. అలాగే ముఖ్యమంత్రి ఆశయం మేరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు దసరా నాటికి అల్పాహారం (టిఫిన్) అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గంగారం టర్నింగ్ మెయిన్ రోడ్డు నుండి ఉషన్నపల్లి గ్రామం నుంచి పందిళ్ల చౌరస్తా వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాంపూర్ ఆర్డబి రోడ్డు నుండి ఉషన్నపల్లి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. ?ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా అర్హతలు కలిగిన మెరిట్ ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం నుండి తప్పించుకోవడానికి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంఈఓ మహేష్, ఎంపీడీవో సురేందర్, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనమైన సదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తక్షణమే ఆదుకోవాలి..
## ఖరీఫ్ నష్టాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 5 : రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ పంటలు తీవ్రంగా దెబ్బతిన్న రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ తేజ నాయక్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో సాధారణ వర్షాలు కురుస్తాయని ప్రభుత్వం, వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆశాభావంతో సాగుకు సిద్ధమయ్యారని తెలిపారు. అయితే ఆచరణలో అక్కడక్కడా స్వల్ప జల్లులు మాత్రమే కురవడంతో రైతులు వేసిన విత్తనాలు మొలకెత్తక ఎండిపోయాయని, దీంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించడంతో పాటు, స్వల్పకాలిక పంటల విత్తనాలు, ఎరువులను ఉచితంగా అందించాలని కోరారు. రైతుల పాత పంట రుణాలను పూర్తిగా మాఫీ చేసి, కొత్తగా వడ్డీ లేని పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంట బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, పశుగ్రాసం, తాగునీటి కొరత లేకుండా గ్రామాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని విడుదల చేయాలని, పోడు సాగు చేస్తున్న రైతులకు అటవీ శాఖ అధికారుల ఇబ్బందులను తొలగించి, పట్టా పోడు భూముల్లో ట్రాక్టర్లతో దున్నుకునేందుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు పులకసి సత్తిరెడ్డి, డివిజన్ నాయకులు వద్దే వెంకటేశ్వర్లు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ అధ్యక్షుడు రావుల నాగేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సింగరేణి మండల నాయకుడు బాలు నాయక్‌తో పాటు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లి పాల్లోనే సంపూర్ణ ఆరోగ్యం ...
## రక్షణ కవచం జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 5:తల్లిపాలు అనేవి కేవలం ఆహారం మాత్రమే కాదని,సంపూర్ణ ఆరోగ్యం బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన తొలి రక్షణ కవచమని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంటలో వచ్చే లేత పసుపు రంగు పాలను ముర్రుపాలు (కొలస్ట్రం) అని పిలుస్తారని, అవి బిడ్డకు అందించే తొలి టీకా వంటివని తెలిపారు. శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి, అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే గుణాలు ఈ పాలలో ఉంటాయని చెప్పారు. అందువల్ల ప్రతి బిడ్డకు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.ఇటీవలి కాలంలో తల్లిపాల విషయంలో అనేక అపోహాలు వ్యాపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సిజేరియన్ ప్రసవం అనంతరం పాల బాటిళ్లు కొనుగోలు చేయాలని లేదా బిడ్డకు తేనె, ఇతర పదార్థాలు ఇవ్వాలని కొందరు సూచిస్తున్నారని, ఇవన్నీ శాస్త్రీయంగా సరైనవి కావని ఆమె స్పష్టం చేశారు. పిల్లలను కనడం, తల్లిపాలు ఇవ్వడం అనేవి ప్రకృతి ప్రక్రియని, సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా వైద్యుల సూచనలను మాత్రమే పాటించాలని కోరారు.బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు, తేనె, పాలపొడి లేదా ఇతర ఆహార పదార్థాలు అవసరం లేదని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో తల్లికి వెంటనే పాలు రాకపోయినా భయపడాల్సిన అవసరం లేదని, మంచి పోషకాహారం తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే తల్లిపాలు సహజంగానే వస్తాయని తెలిపారు.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. [illegible] ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) రాజేందర్ గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ, సీడీపీవో కల్పనా, సీడీపీఓ వెంకటేశ్వర్లు, కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఎంఎల్ హెచ్పీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కో మృతిని కుటుంబా నికి
## 20 లక్షల పరిహారం కంపెనీ జి ఎం.మూర్తి



నారాయణపేట ఆగస్టు 5:రాష్ట్ర సరిహద్దులోని కడే చూరు సీల్ ల్యాబ్ రీటారీస్ కంపెనీలో గ్యాస్ లీక్ ప్రమా దంలో మృతి చెందిన ముగ్గురు కార్మికుల కుటుం బాలను ఆదుకుంటామని ఒక్కొక్కరికి 20 లక్షల పరి హారం కంపెనీ తరపున అందజేస్తామని కంపెనీ జి ఎం మూర్తి స్పష్టం చేశారు. వివిధ పార్టీలు,సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందో ళన నేపథ్యంలో రాయచూ రు జిల్లా ఎస్పీఎస్పీ పృద్వి క్ శంకర్, కంపెనీ జి ఎం మూర్తితో చర్చలు జరిపా రు.ఈ చర్చలో కాడేచుర్ గ్రామ పెద్ద సిద్ద న్ గౌడ, అలంపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ దని, అనంపల్లి గ్రామ పెద్దలు, జై కర్ణాటక సంఘము ప్రతినిధులు వీరేష్ సజ్జన్ ,బి ఆర్ ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప పాల్గొని బాధితకుటుంబాలకు న్యాయం చెయ్యాలని ఎస్పీ, సీల్ కంపెనీ జి ఎం తో కోటి రూపాయలు డిమాండ్ చెయ్యగా 20 లక్షలు ఇస్తామని ఒప్పు కున్నారు.అలాగే ఈ ఎస్ ఐ ఇన్సూరెన్స్ అమౌం ట్ ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ అందజేస్తామని తెలిపారు,

## స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్ల సాధనకై హైదరాబాదులో
## ఆగస్టు 7న జరుగు ధర్నాను జయప్రదం చేయండి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్ల సాధనకై హైదరాబాదులో ఆగస్టు 7న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ స్పెషల్ టీచర్ల పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొన్నాల గోపాల్ రెడ్డి బెలిజిని కోటయ్య కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి డిఎస్సి ద్వారా నియమాకము పొందిన స్పెషల్ టీచర్లకు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసినారు. తెలంగాణలో గత ప్రభుత్వం స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గత రెండున్నర సంవత్సరముల నుండి ప్రభుత్వానికి ఎమ్మెల్యే, మంత్రుల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ముఖ్యమంత్రికి కూడా వినతి పత్రములు సమర్పించడం జరిగింది. కానీ స్పందించడం లేదు గత రెండున్నర సంవత్సరాల నుండి టీజీపీ జేఏసీ ద్వారా ఉద్యమిస్తున్నాం . ఈనెల 7న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు సంఘాలతో ప్రమేయం లేకుండా స్పెషల్ టీచర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ స్పెషల్ టీచర్స్ మరియు పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, బెలిజిని కోటయ్య కోరినారు. ప్రభుత్వం గత మూన్నెల్లుగా ఎన్ ఈ హెచ్ ఎస్ ప్రీమియం బలవంతంగా వసూల్ చేస్తున్నా నగదు రహిత వైద్యం సక్రమంగా అందించడంలేదూ, మూడేండ్లైనా పి ఆర్ సి రిపోర్టే లేదు, 6 డి ఏ లు పెండింగ్లోనేవున్నాయనీ.. ప్రభుత్వం మాటలతోనే టైమ్ పాస్ చేస్తుందనీ విసిగిపోయిన టి ఏ పి జేఏసీ ఆగస్టు 7న ఛలో హైదరాబాద్, ఇందిరాపార్క్ పెన్షనర్ల మహాధర్నా చేయుటకై పిలుపు నిచ్చింది కావున పెన్షనర్లందరూ అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీవిజ్ఞప్తి చేశారుపెండింగ్ ప్రధాన సమస్యలు 1. గత మూన్నెళ్లుగా ఎన్ ఈ హెచ్ ఎస్ ప్రీమియం చెల్లిస్తున్నందున తక్షణమే హెల్త్ కార్డులు విడుదల చేస్తూ నగదు రహిత చికిత్సలు అమలు చేయాలి.2. నూతన పకటించి, 1-7-2023 నుండి అమలుచేయాలి.3. స్పెషల్ టీచర్లుగా ?398/- ల నిర్ణీత వేతనంపై పని చేసిన ఉపాధ్యాయులకూ నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి4. ఇటీవల రిటైరైన పెన్షనర్ల బకాయిలన్నీ చెల్లించాలి.5. పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికై "పెన్షనర్ల ప్రత్యేక డైరెక్టరేట్" ఏర్పాటు చేయాలి.6. కమ్యుటేషన్ 11సం,,ల 3నెల్లకే నిలిపివేయాలి.7. 20 సం,,ల సర్వీసుకే ఫుల్ పెన్షన్ ఇవ్వాలి.

## ఆదివాసుల జల్--జంగిల్--జమీన్ హక్కుల పరిరక్షణకు
## ఐక్య పోరాటం అవసరం: భూక్య శివ నాయక్

1/70, పేసా, అటవీ హక్కుల చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ -- కార్పొరేట్ మైనింగ్, నిర్వాసితుల విధానాలను వ్యతిరేకించిన సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 5: ఆదివాసుల జల్--జంగిల్--జమీన్, స్వయం పాలన హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కారేపల్లి మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం 1982లో ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం ఆగస్టు 9ను అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే దేశంలో ఇప్పటికీ ఆదివాసుల హక్కులకు భంగం కలిగే విధంగా అనేక చర్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.టైగర్ జోన్లు, టైగర్ కారిడార్లు, నేషనల్ పార్కులు, అభయారణ్యాలు, బొగ్గు గనులు, జాతీయ రహదారులు, రిజర్వాయర్ల పేరుతో ఆదివాసులను నిర్వాసితులను చేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్--5 ప్రాంతాల్లో బహుళజాతి కంపెనీల మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని, 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ)లను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, గిరిజనుల హక్కులను పరిరక్షించే విషయంలో ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, సింగరేణి ప్రాంతాల్లోని పరిశ్రమలు, గనుల్లో స్థానిక ఆదివాసులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.సింగరేణి మండలం ఐదవ షెడ్యూల్ ప్రాంతం కావడంతో ఇక్కడ అమల్లో ఉన్న చట్టాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వ్యాపారం, భూముల ఆక్రమణలు, అక్రమ రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయని ఆరోపించారు. మండల కేంద్రం నుంచి పెట్రోల్ బంక్ వరకు భూముల కొనుగోలు--అమ్మకాలు చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసుల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఏజెన్సీ ప్రాంతాల చట్టాలను సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన కోరారు.

## యూత్ కమ్యూనిటీ
## హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ దీన్‌దయాళ్ నగర్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న యూత్ కమ్యూనిటీ హాల్‌కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా దీన్‌దయాళ్ నగర్ కాలనీవాసులు ఎదురుచూస్తున్న కమ్యూనిటీ హాల్ కల నేడు సాకారమైందని అన్నారు. కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా కమ్యూనిటీ హాల్ లేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురాగానే వెంటనే రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని దీన్‌దయాళ్ నగర్ కాలనీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించామని, ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.యువతకు సామాజిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు యూత్ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే, భవిష్యత్‌లో కూడా కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని చేపడతామని హామీ ఇచ్చారు. హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని చేతల్లో చూపిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, గత రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో సుమారు 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత పదేళ్లలో చేపట్టని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి డివిజన్ అభివృద్ధే తమ లక్ష్యమని, ముఖ్యంగా కాలనీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.దీన్‌దయాళ్ నగర్ కాలనీవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంటి నెంబర్ల సమస్య పరిష్కారానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీ ఎఫ్‌టీఎల్ (ఖీూ) పరిధిలో ఉండటం వల్ల కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, అయితే ప్రభుత్వం ఈ అంశంపై అత్యంత సీరియస్‌గా దృష్టి సారించి చట్టపరమైన పరిష్కారం ద్వారా కాలనీవాసులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి అర్హత కుటుంబానికి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సుమారు మూడు వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేశామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి రోజు తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ, వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, మామిళ్ల రాజు, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్సర్ పాషా, యూత్ నాయకుడు మాలోత్ రవి నాయక్, తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి

వద్దిపేట చెక్‌డ్యాం, డిగ్రీ కళాశాల మంజూరుకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్



చర్ల : లోకల్ గైడ్ :గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు చర్ల మండలంలోని వద్దిపేట చెక్‌డ్యాంను వెంటనే మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ప్రస్తుతం ఒకే పంటకు నీరు అందుతోందని, ఎన్నికల సమయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దిపేట చెక్‌డ్యాం నిర్మించి ఎత్తిపోతల పథకం ద్వారా 25 వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. వద్దిపేట చెక్‌డ్యాం నిర్మాణం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో రైతులకు మేలు జరుగుతుందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రజలకు, ఆదివాసీలకు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు కారణంగా సుమారు 10 వేల ఎకరాల కోరగడ్డ భూములు ముంపునకు గురవుతున్నాయని, కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, కొత్తూరు, మొగలపల్లి, ఆనందకాలనీ తదితర గ్రామాల రైతులు సాగు చేస్తున్న భూములకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొయ్యూరు, మామిడిగూడెం, గడ్డురుగట్టు ప్రాంతాల్లో ఆదివాసీల భూములను అటవీ శాఖ ఆక్రమిస్తోందని, వాటిని ప్రభుత్వం అడ్డుకోవడం లేదని ఆరోపించారు. పాత పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, ఆదివాసీలపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ (ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం) జిల్లా నాయకులు గొంది మూయన్న, ఇరుప ప్రసాద్, బొర్రా సరోజిని, కొండ్రు రాజేశ్వరి, బంద నాగమణి, తెల్లం బుచ్చయ్య, తెల్లం రామకృష్ణ, తెల్లం కమల తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై ఏళ్ల దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం..
## అభివృద్ధి నిరోధకులను ప్రజలు తిరస్కరించాలి: ఎమ్మెల్యే నాయిని..

రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు05(లోకల్ గైడ్ న్యూస్)విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కు అందజేత,హనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .. శంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు.అదేవిధంగా ఆర్‌ఈసీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు.నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.దర్గా రోడ్, కాజీపేట బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి దశాబ్దాల సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు.వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో అనేక కీలక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ముప్పై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తులను ప్రజలు తిరస్కరించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరగడం స్థానికంగా బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పు ద్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురవేణ శివకుమార్ కుటుంబానికి అండగా నిలిచేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పీఠాధిపతి,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసుర్ పాషా,మాజీ కార్పొరేటర్లు సత్రాజ్ బేగం,అబూబకర్,జక్కుల రవీందర్,డివిజన్ అధ్యక్షులు రవి, నాయకులు అంకుష్,మట్టెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## ఆగష్టు నెలలో గోదావరి 2వ వంతెనపై రాకపోకలు పునరుద్ధరిస్తాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వరద కోత నివారణకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నాం



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలంలోని గోదావరి నదిపై నిర్మించిన రెండో వంతెనకు వరదల కారణంగా దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డును ఈ నెలాఖరులోగా పూర్తిగా పునరుద్ధరించి, వంతెనపై రాకపోకలను ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత ఌ జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం గోదావరి వరదల వల్ల కోతకు గురైన రెండో వంతెన అప్రోచ్ ప్రాంతంలో జరుగుతున్న మరమ్మతు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులతో పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి దేశ, విదేశాల నుంచి ఏటా లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, వారి సౌకర్యార్థమే రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గోదావరి పుష్కరాలు, శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాల వంటి సందర్భాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈ వంతెనను నిర్మించామని చెప్పారు. 2015 గోదావరి పుష్కరాల సమయంలో ఒకే వంతెన ఉండటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయని, అనంతరం అమరావతి--జగదల్పూర్ జాతీయ రహదారి ప్రణాళికలో భాగంగా భద్రాచలం మీదుగా రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు వచ్చినా అప్రోచ్ రోడ్డుకు కోత ఏర్పడకుండా పటిష్టమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి వంతెనపై రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ వంతెన అందుబాటులోకి రావడంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులు, భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల చివరి విడత

## రూ.1.60 లక్షలు వెంటనే విడుదల చేయాలి : దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చివరి విడత ప్లాస్టరింగ్ ఖర్చుల కోసం ఇవ్వాల్సిన రూ.1.60 లక్షలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. చర్ల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించి, ప్రస్తుతం రూ.3.40 లక్షలు మాత్రమే విడుదల చేసి, మిగిలిన రూ.1.60 లక్షల ప్లాస్టరింగ్ నిధులు ఇవ్వకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పేద కుటుంబాలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ, చివరి విడత నిధులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే మిగిలిన నిధులను విడుదల చేసి, లబ్ధిదారులను అప్పుల బాధల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం, ప్రతి ఇంటి మహిళకు నెలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ.3,116 నిరుద్యోగ భృతి వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా, రైతు బీమా, వరికి రూ.500 బోనస్, కౌలు రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ వంటి హామీలు సక్రమంగా అమలు కాక రైతులు నష్టపోయారని అన్నారు. రుణమాఫీ అవుతుందని నమ్మి అనేక మంది రైతులు అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించినా, చివరకు మాఫీ జరగక మోసపోయారని ఆరోపించారు. చర్ల మండల ప్రజలకు ఎన్నికల సమయంలో ఒద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు, ఐదు గ్రామాల గిరిజనులకు సాగునీటి సౌకర్యం, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. భద్రాచలం--చర్ల ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారి, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.

## వనపర్తిలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలి.

--- తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యం ఏ ఖాదర్ పాషా.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 5: వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యం ఏ ఖాదర్ పాషా బుదవారం ఒక లిఖిత పూర్వక ప్రకటన లో తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో స్వర్గీయ గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆట, పాటలతో కోట్లాది మంది ప్రజలను చైతన్యపరిచి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రజాయుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన గుర్తుచేశారు. తన జీవితాంతం పీడిత, తాడిత ప్రజల గొంతుకగా నిలిచి ప్రజా కళలకు అత్యున్నత గౌరవాన్ని తెచ్చిన మహనీయుడు గద్దర్ అని ఆయన కొనియాడారు. ప్రజాకళాకారుడి జ్ఞాపకాలను , ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు గుర్తుచేసేలా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ కూడలిలో గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి, మునిసిపల్ , జిల్లా అధికారులతో మాట్లాడి రాజీవ్ చౌక్‌లో విగ్రహ ఏర్పాటుకు కావలసిన అనుమతులు, స్థలం అవసరమైన నిధులను మంజూరు చేయాల్సిందిగా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు .

## ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 5:జిల్లా కేంద్రంలోని ఈవీఎం లు భద్రపరిచిన గోదాం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించ బడుతోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు.బుధవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా గోదాం వద్ద అమ లులో ఉన్న భద్రతా చర్య లు, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం గోదాము ను నిర్దిష్ట వ్యవధిలో తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి క్రమం తప్పకుం డా సమర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమి షనర్ శంకర్, డీటీ రామ కృష్ణ, సీ సెక్షన్ అధికారి జయసుధ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాటికి మిర్యాలగూడ మున్సిపాలిటీని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. గాంధీ జయంతి నాటికి మిర్యాలగూడ మున్సిపాలిటీని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపల్ సమావేశ హాలులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి సమీక్షించారు.చెత్త పేరుకు పోవడం వల్ల దోమలు, కుక్కల బెడద, వ్యాధులు పెరుగుతాయని, తద్వారా ప్రజలు ఇబ్బందులు పడతారని, అందువల్ల మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, సేకరించిన చేతను డంపింగ్ యార్డ్ కు తీసుకెళ్లి బయో మైనింగ్ చేయాలని ఆదేశించారు. జవాన్లు, సిబ్బంది ఇకపై ఆన్లైన్ అటెండెన్స్ ఇవ్వాలని, ఎవరు విధులకు హాజరు కాకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ కమిషనర్,వార్డు అధికారులు తప్పనిసరిగా వార్డులలో పర్యటించాలని,ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని ,ప్రత్యేకించి మున్సిపాలిటీలో చెత్త వేసే ప్రదేశాలు ఉండరాదని, ప్రస్తుతం 30 చోట్ల చెత్త వేసే ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు తెలుపగా, వాటి సంఖ్యను పూర్తిగా తగ్గించి అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీగా చేయాలన్నారు.బహిరంగ ప్రదేశాలు చికెన్ షాపులు, చేపల మార్కెట్ ద్వారా వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా, వ్యర్థాలన్నింటిని క్రమ పద్ధతిలో డిస్పోజ్ చేసేందుకు మున్సిపల్ కమిషనర్ చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా చెత్త బయట వేస్తే పెనాల్టీ విధించాలని, చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకు మున్సిపల్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ నిర్వహించాలని, ఈ శుక్రవారం నుండి "ఫ్రైడే డ్రైడే" చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ 2 నుండి ప్రతి ఇంటి నుండి చెత్తను నాలుగు రకాలుగా సేకరించేందుకు చెత్త బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్ ను వినియోగించవద్దని చెప్పాలని, బయోడిగ్రేడబుల్ కవర్లు లేదా బట్ట సంచులు వాడేలా షాపులో యజమానులకు సూచించాలని, ఒకవేళ ఒకటికి రెండు సార్లు చెప్పినప్పటికీ వినకపోతే సదరు షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ లో పైలెట్ పద్ధతిలో నిర్వహిస్తున్న" నక్ష "కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా వారంలోపు ఆర్ ఓ ఆర్ ఎంట్రీలను పెంచాలని, ఏ రోజుకు ఆరోజు డేటా ఎంట్రీ ని పూర్తి చేయాలని, భూములకు సంబంధించి సర్వే మాత్రం మిగిలి పోయి ఉన్నందున సర్వే నిర్వహించే విషయాన్ని ముందే సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని చెప్పారు. కాగా నక్ష సర్వేలో భాగంగా 32 వార్డులకు గాను ఇప్పటివరకు 25 వార్డులు పూర్తి చేయడం జరిగిందని, 356 బ్లాకులకు గాను 332 పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. 1225 ఎకరాల సర్వే చేయాల్సి ఉన్నట్లు తెలిపారు.ప్రతిరోజు 30 డేటా ఎంట్రీ పూర్తి చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు .మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి ఇంటికి, ప్రభుత్వ సంస్థలకు ,అన్నిచోట్ల తాగు నీరు వచ్చేలా వార్డు అధికారులు చూడాలని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఇండ్ల సమాచారం వార్డు అధికారుల దగ్గర ఉండాలని, ఇకపై వార్డు అధికారులతో వార్డు ప్రొఫైల్ లేకుంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అమృత్ కింద చేపట్టిన తాగునీటి ఓహెచ్ఎస్ఆర్లను డిసెంబర్ లోపు పూర్తి చేయాల్సిందిగా పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏజెన్సీలను ఆదేశించారు .మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయమైన ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, 16 కోట్ల రూపాయలకు గాను కేవలం 20 శాతం మాత్రమే వసూలు చేయడం జరిగిందని తెలిపారు. వార్డు అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పన్నును వసూలు చేయాలన్నారు.ప్రస్తుతం వర్షాలు పడేందుకు అవకాశం ఉన్నందున వనమహోత్సవం కింద మొక్కలు నాటాలని, ఈనెల 20 శాతం లక్ష్యాలు సాధించేందుకు దృష్టి సారించాలన్నారు.మున్సిపాలిటీలో చేపట్టిన రోడ్లు ,సెంట్రల్ మీడియన్, ఫ్లైఓవర్ సుందరీకరణ పై కలెక్టర్ సమీక్షించారు .మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కామాటీలను, జవాన్లను తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం వారిలో కొంతమందికి వయస్సు మళ్ళీనందున కమాటిల ఏర్పాట్లపై చర్య తీసుకోవాలని కలెక్టర్ తో కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో హాస్పిటల్ ,బస్టాండ్, కూరగాయల మార్కెట్, వైకుంఠధామం, తదితర ప్రదేశాల వద్ద ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్యన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. శానిటేషన్ పైనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉందని , ఇందుకు ప్రజాప్రతినిధులుగా తాము కూడా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .అధికారులు మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు, చింతపల్లి, ఆడవిదేవులపల్లిలో స్థలాలు ఉన్నందున సబ్ స్టేషన్ ల మంజూరు కు సహకరించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. అలాగే విద్యుత్తు సమస్య లేకుండా విద్యుత్ స్తంభాలు వైర్ల కోటా మిర్యాలగూడ కు రావడంలేదని, ఈ విషయంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఆదాయ మార్గాన్ని పెంచేలా మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులకు సహకరించాలని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై నాలుగు చోట్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, అక్కడ ప్రమాదాలు జరగకుండా వై జంక్షన్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పట్టణం మొత్తం రహదారులపై తోపుడుబండ్లు, చిరు వ్యాపారాలు చేసుకునేవారు స్థలాలను ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తో కోరారు .అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రాంతీయ వైద్యశాలలో వికలాంగుల ప్రత్యేక వైకల్య నిర్ధారణ కేంద్రాన్ని ,ఊయల కేంద్రాన్ని ,డేటా ఎంట్రీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వివిధ రోగాలతో వచ్చిన పేషంట్లతో మాట్లాడుతూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ,డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, ఆర్డిఓ రమణారెడ్డి ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహనే ప్రధాన ఆయుధం జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక , ఎస్పీ వినీత్




నారాయణపేట ఆగస్టు 5: సైబర్ నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవ డం కంటే, అవి జరగకుండా ముందుగానే ప్రజల్లో విస్తృ త అవగాహన కల్పించ డమే అత్యంత ప్రభావవం తమైన మార్గమని జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు."సురక్ష కా తిరంగా -- సైబర్ జాగృత్ దివస్" సందర్భంగా జిల్లా పోలీసు శాఖ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అభి నందన్ గార్డెన్స్‌లో నిర్వ హించిన భారీ సైబర్ అవ గాహన సదస్సులో జిల్లా కలెక్టర్, ఎస్పీ లు పాల్గొని ప్రసంగించారు.అంతకుముందు వివిధ రకాలుగా సైబర్ నేరాల బారిన పడిన బాధితులు స్వయంగా మాట్లాడి సైబర్ నేరాల వల లో ఎలా చిక్కుకున్నారో స్వయంగా వారి మాటల్లో వివరించి ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని, అనవసర లింక్స్ ఓపెన్ చేయరాదని, తక్కువ సమయంలో ఎక్కు వ డబ్బులు సంపాదించ వచ్చు అనే ఆశకు గురికా వద్దని అలాంటి చిన్న చిన్న తప్పులు చేయొద్దని ఎవరి కైనా డబ్బులు పంపించే ముందు ఒకసారి ఆలోచిం చి పంపాలని స్వయంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొ న్నారు. ప్రతి గ్రామపం చాయతీ సమావేశంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అజెండా చేర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించా రు. అలాగే మహిళా సంఘాలు, వీఓలు, స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో కూడా సైబర్ భద్రత అంశా న్ని తప్పనిసరిగా చర్చించా లని కోరారు.విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తమ కుటుం బ సభ్యులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలియజేసి సైబర్ భద్రతపై అవగాహన పెంచాలనిపిలుపునిచ్చారు.విధి నిర్వహణలో తాను చూసిన అనేక సైబర్ మోసాల ఘటనలను ప్రస్తా విస్తూ, "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఓ రిటైర్డ్ ఉపాధ్యా యుడి నుంచి రూ.75 లక్షలు కాజేసిన ఘటనను ఉదాహరణగా వివరించా రు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసుల సమన్వయంతో ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టినా, నిందితులు డబ్బును దేశవ్యాప్తంగా వందలాది బ్యాంకు ఖాతా లకు బదిలీ చేయడంతో మొత్తం సొమ్మును తిరిగి రాబట్టడం క్లిష్టంగా మారిం దన్నారు. సైబర్ నేరాల వెనుక అత్యంత పటిష్ఠ మైన నెట్‌వర్క్‌లు పనిచేస్తు న్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసా నికి గురైన వారు భయం, సిగ్గు లేదా అపోహలతో ఫిర్యాదు చేయకుండా ఉండరాదని, వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేసి పోలీసులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. సమయానికి ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు పెరుగు తాయని పేర్కొన్నారు.సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు, నకిలీ ప్రకటన లు, ఫ్రీ గిఫ్ట్‌లు, లక్కీ డ్రాలు, తక్షణ నగదు ఆఫర్ల పేరుతో వచ్చే సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, "ఎవరూ ఉచి తంగా డబ్బు ఇవ్వరు" అనే విషయాన్ని గుర్తుంచుకో వాలని హెచ్చరించారు. ఈ అవగాహనను ప్రతి కుటుంబం, ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ సైబర్ నేరాలు కేవలం ఆర్థిక నష్టానికే పరిమితం కావని, కొన్నిసార్లు బాధితుల జీవి తాలను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతున్నా యని తెలిపారు.సైబర్ నేరగాళ్లు ప్రజలను భయం, ఆశ అనే రెండు ప్రధాన ఆయుధాలతో మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో నకిలీ లింకులు పంపడం, వ్యక్తి గత ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయ డం, డిజిటల్ కరెన్సీద్వారా డబ్బులు డిమాండ్ చేయ డం వంటి పద్ధతులతో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని వివరించారు.తాను కొత్త గూడెంలో విధులు నిర్వ హించిన సమయంలో ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ఓ గిరిజన యువతి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని, ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపి స్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఘటనను గుర్తుచేశారు. సకాలంలో పోలీసుల జోక్యంతో ఆమె ను రక్షించగలిగామని, అయితే ఇటువంటి ఘట నలు యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు.మాదాపూర్‌లో విధులు నిర్వహించిన సమయంలో ఓ ప్రముఖ సినీ నటుడి పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓటీపీ పొందడం ద్వారా కోట్ల రూపాయలు కాజేసిన ఘటనను ప్రస్తా విస్తూ, ఎంత చదువుకున్న వారైనా ఒక్క క్షణం నిర్లక్ష్యం చేస్తే సైబర్ నేరాలకు బల య్యే అవకాశం ఉందని హెచ్చరించారు.నారాయణపేట జిల్లాలో రైతు బీమా, ప్రైవేట్ బీమా సొమ్ము అందుకున్న ఓ కుటుంబం బ్యాంకు ఖాతా నుంచి లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు కాజేసిన ఘటన ను గుర్తుచేస్తూ, కుటుంబ భవిష్యత్తుకు ఆధార...



## రాజేందర్ రెడ్డి అందించిన కళా సేవలు చిరస్మరణీయం



నారాయణపేట ఆగస్టు 5: గాయకుడు రాజేందర్ రెడ్డి బాలకేంద్రంలో తబలా వాయిద్యా కారులుగా ఉంటూ తనవంతు గా ఎందరో చిన్నారుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీసి తనవంతు గా చేసిన కృషి చిరస్మరణీయమని సీనియ ర్ శివ మాల దారణ గురు స్వామి బండి గోపాల్ రెడ్డి ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు బుధవారం రాజేందర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి బాలు అభిమానసంఘం బాలకేంద్ర సిబ్బంది ఆధ్వ ర్యంలో పూల మాలలు వేసి నివాళ్ళర్పించి అయన సేవాలు కొనియాడారు ఈ కార్యక్రమంలో సంగనర్సిం హులు వసంత్ కుమార్ ప్రభాకర్ రెడ్డి అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ లీకేజి ప్రమాదం పీ ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి



నారాయణపేట ఆగస్టు 5:రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కడెచుర్ - బడియాల్ పారిశ్రామిక ప్రాంతంలోని సి ఐ ఎల్ ల్యాబరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో జరిగిన కెమికల్ లీకేజీ ప్రమాదం పై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాదంలో తెలంగాణకు చెందిన గణేష్, మధ్యప్రదేశ్ కు చెందిన విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ లు మరణిం చడం బాధాకరమని మృతుల కుటుంబాలకు ఎంపీ డీకే అరుణ సానుభూ తి తెలిపారు.ప్రమాదంలో మరణించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధి లోని నారాయణపేట జిల్లా కృష్ణా మండలం అలంపల్లి గ్రామ వాసి కట్ల గణేష్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆంధ్రప్రదేశ్ కి చెందిన మరో ఇద్దరు యువ కులకు మెరుగైన వైద్యం అందించాలని కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మహ బూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఫోన్లో మాట్లాడారు.ప్రమాదంలో మరణించి కుటుంబాలకు, గాయప డిన వారికి కంపెనీ యాజ మాన్యం అండగా నిలబడి నష్టపరిహారం అందించాల ని, కార్మిక భీమాతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## తుషార పాఠశాలలో విద్యార్థుల ప్రమాణ స్వీకరణ దినోత్సవం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు05(లోకల్ గైడ్ న్యూస్):విద్యార్థుల మధ్య నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, పోటీ విధానాన్ని పెంపొందించడానికి ఏర్పాటుచేసిన నాలుగు గ్రూపుల నాయకత్వ బృందానికి గురువారం రోజున ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఒక్కొక్క గ్రూపుకి ఒక నాయకుడు, సహనాయకుడిని నియమించారు. అలాగే ప్రాథమిక తరగతులు నుండి కూడా ఒక నాయకుడు సహనాయకుడు నియమింపబడ్డారు. వీరికి సహకారంగా ఏడు విభాగాలలో మంత్రి మండలి ఏర్పాటు చేసారు. ఒక్కో శాఖకు ఒక్కో బాధ్యత ఉంటుంది. ఉదాహరణకు రేడియో, పాఠశాల మ్యాగజిన్, ఆటల పోటీలు, లైబ్రరీ, సంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన విశాలకు సంబంధించిన మంత్రివర్గాలు ఉంటాయి. వాటిని నిర్వహించడానికి ప్రతి మంత్రిత్వ శాఖకు ఒక కార్యదర్శి ఉప కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఉంటారు. వీరు పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వాటి ద్వారా నిర్వహణ సహకారం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ బి రమేష్ బాబు హాజరై విద్యార్థులను శాఖల బాధ్యతలు అప్పగించి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మేజర్ నరేందర్, వైస్ ప్రిన్సిపల్ సుమ బాధ్యులకు పట్టాలు, టోపీలను అలంకరింపజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చనిపోయినా చిరంజీవే..! ముగ్గురికి ప్రాణదాతగా నిలిచిన సాయి

### రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్.. కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణయంతో అవయవదానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 5 (మహా) : కారేపల్లి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామ మూలమలుపు వద్ద ఈ నెల 2వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాయం సాయి (20) హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌తో బుధవారం కన్నుమూశాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు మృతితో తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ, సమాజానికి ఆదర్శంగా నిలిచే నిర్ణయం తీసుకున్న సాయి కుటుంబ సభ్యులు అతని అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. వారి సమ్మతితో వైద్యులు అవయవదాన ప్రక్రియను పూర్తి చేసి, సాయి అవయవాలను అవసరమైన ముగ్గురు రోగులకు మార్పిడి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సాయి మరణం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులను విషాదంలో ముంచెత్తింది. అయితే, అతని అవయవదానం ద్వారా మరో ముగ్గురికి కొత్త జీవితాన్ని ప్రసాదించే అవకాశం లభించడం అందరినీ భావోద్వేగానికి గురి చేసింది. అవయవదానం మహోన్నతమైన మానవతా సేవ అని, ఒకరి మరణానంతరం పలువురికి జీవం పోసే గొప్ప దానం అని వైద్యులు పేర్కొంటున్నారు. సాయి కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడారు.

## సిద్దిపేటలో ఘనంగా

## ‘సైబర్ జాగృక్త దివస్ -- సురక్ష కా తిరంగా’ కార్యక్రమం

### సైబర్ వారియర్లుగా మారాలని విద్యార్థులకు సీపీ రష్మీ పెరుమాళ్ పిలుపు




సిద్దిపేట, ఆగస్టు 5(లోకల్ గైడ్): సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ‘సైబర్ జాగృక్త దివస్’ సందర్భంగా ‘సురక్ష కా తిరంగా’ పేరుతో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల నుంచి ముస్తాబాద్ చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సైబర్ వారియర్ ప్రతిజ్ఞ చేయించి, మానవహారం ఏర్పాటు చేశారు.డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో సైబర్ క్రైమ్ ఏసీపీ రాజు మాట్లాడుతూ, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఓటీపీ, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్ సహా వివిధ రకాల సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు.అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కుషాల్కర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేమితో రైతులు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ఓటీపీ, సీవీవీ, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ‘సురక్ష కా తిరంగా’ పోస్టర్‌ను ఆవిష్కరించి, సైబర్ క్విజ్ విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు భయపడకపోవడం, ఏఐ డీప్‌ఫేక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండడం ద్వారా సైబర్ నేరాలను నివారించవచ్చన్నారు.విద్యార్థులు మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని, పరీక్షల్లో అపజయం ఎదురైనా నిరాశ చెందకుండా జీవితంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్‌గా మారి సైబర్ భద్రతపై అవగాహన పెంచాలని సీపీ రష్మీ పెరుమాళ్ విజ్ఞప్తి చేశారు.



## భావన ఋషి వెల్ఫేర్

## అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు5:- కాప్రా పద్మశాలి టౌన్‌షిప్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్‌లో బుధవారం శ్రీ భావన ఋషి వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్‌బీఆర్‌డబ్ల్యూఏ) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సమాజ అభ్యున్నతి, సేవా కార్యక్రమాల నిర్వహణలో సంఘం కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ సామాజిక సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా, సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఏవో సంధ్య, టీచర్ కుమార్

## ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం

## అందరికీ ఆదర్శంగా నిలిచిన మండల వ్యవసాయ అధికారిణి సంధ్య, టీచర్ బండారి కుమార్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు వారిపై అత్యధిక శ్రద్ధ కనపరుస్తున్నామని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారిని తొట్ల (ముస్కే) సంధ్య, అంకంపల్లి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న బండారి కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యవసాయ అధికారిని సంధ్య తన కూతురు విహాన్సీ, బండారి కుమార్ తన ఇద్దరు కూతుళ్లు ఆధ్యా, రియాలను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించి, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన, శాస్త్రీయమైన విద్యా విధానాలను అమలు చేస్తూ, అక్కడి ఉపాధ్యాయులు పిల్లల్ని అద్భుతంగా తయారు చేయడం గమనించిన వారు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వారు కృషి చేస్తున్నారు. వీరిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఎందరికో ఆదర్శనీయులు. వీరిని గ్రామం, మండలం, జిల్లాలోని ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురుఅభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు వీరిద్దరూ ఆదర్శంగా పిలవడం పట్ల వారు మిక్కిలి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పంట చేను లాంటి ప్రభుత్వ పాఠశాలలను వదిలి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పిల్లల్ని పంపించడం ఘోరమైన విషయమన్నారు. నేతిబీరలో నెయ్యి ఉండనట్లే, ప్రైవేట్ పాఠశాలల్లో ఏమీ లేదని, ‘దూరపు కొండలు నునుపు’ అన్నట్లుగా తల్లిదండ్రులు అక్కడ ఏదో ఉందని భ్రమ పడుతున్నారన్నారు. చదువుతోపాటు అక్కడ కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని స్వయాన ఒక విద్యాశాఖ అధికారే చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. పిల్లల్ని బాగా చదివించి, వారిని క్రమశిక్షణగా ఉంచుతూ అద్భుతమైన ఫలితాలు సాధించినందుకు గాను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు ‘బెస్ట్ స్కూల్ అవార్డు’ పొందిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మండల వ్యవసాయ అధికారిణి సంధ్య, టీచర్ బండారి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి శంకర్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## సి ఐ ఎల్ ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రి శరణాప్రకాష్ పాటిల్



నారాయణపేట ఆగస్టు 5: రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక కడేచూరు డి ఐ ఎల్ కంపెనీలో గ్యాస్ లీక్ అయ్యి ముగ్గురు మృతి చెందిన ఘటనపై స్పందించిన కర్ణాటక రాష్ట్ర వైద్య, విద్యా శాఖ మంత్రిడాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్,స్థానిక ఎమ్మెల్యే కందుకూరి శాసన్ గౌడ బుధవారంసీల్ కంపెనీ ని సందర్శించా రు, యువకులు చనిపోవ డంతో విచారం వ్యక్తం చేశారు, ఈ సంఘటన జరగడం దురదృష్ట కరమని అన్నారు, బాధితులకు న్యాయం చేస్తామని ,కంపెనీ పై కఠిన చర్యలు తీసుకుం టామని కంపెనీ ని సిజ్ చేస్తామని తెలిపారు.మంత్రి,ఎమ్మెల్యేలను కలిసి బి ఆర్ ఎస్ నాయకుడు శివరాజ్ పాటిల్ బాధితులకు సరైన న్యాయం చేసి ఆకుటుంబాలను ఆదుకోవాలని,చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## కాప్రా చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

## హైడ్రా అధికారులకు నాణ్యత, గడువుపై ఎమ్మెల్యే ఆదేశాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 5:-ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువులో హైడ్రా ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం స్థానిక కాలనీవాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు పరిసరాల్లో చేపడుతున్న పనుల పురోగతిని



క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, పనులు నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. చెరువు అభివృద్ధి పూర్తయితే స్థానికులకు మెరుగైన వాతావరణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, విశ్రాంతికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చెరువు అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలు, సూచనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.కాప్రా చెరువును ఉప్పల్ నియోజకవర్గానికి ఆదర్శవంతమైన పర్యావరణ, వినోద కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా గోలి శ్రీనివాస్ రెడ్డి

### మృతుడి కుటుంబానికి పరామర్శ.. గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



లోకల్ గైడ్ ఆమనగల్లు పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. వెల్దండ మండలం చేర్యాకర్ గ్రామపంచాయతీకి చెందిన చేర్క వెంకటయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన, గ్రామ సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాసుల తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన వంగూరి లక్ష్మయ్య ప్రమాదంలో కాళ్లకు గాయాలై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాసులు, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మైసయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య, ఉప సర్పంచ్ కొండల్, నర్సింహా, నాయకులు తారా సింగ్, మెండే శ్రీను, వార్డు సభ్యులు లాలయ్య, రమేష్, అల్లే సందీప్, సాయి, శ్రీరాములు, బాలయ్య, గడ్డం శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ దరఖాస్తుల పునఃసమర్పణకు అవకాశం: తల్లోజు ఆచారి

### ప్రతి అర్హ ఓటరికి సమాచారం చేరేలా అధికారులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 5 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. ఆగస్టు 10వ తేదీ వరకు ఎన్యూమరేషన్ దరఖాస్తులను పునఃసమర్పించుకునే అవకాశం ఉన్నందున, ఈ విషయంపై ప్రతి అర్హ ఓటరికి పూర్తి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, దరఖాస్తుల సమర్పణలో అవసరమైన సహాయం అందించాలని సూచించారు. అలాగే ప్రతి బూత్ పరిధిలో బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏలు, సూపర్వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఓటరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు.

## పరిశుభ్రతకు పెద్దపీట..

## ఆరో వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్ సందర్శన

### స్వయంగా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యానాయక్ -- పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాల శుభ్రతకు ఆదేశాలు



లోకల్ గైడ్ఆమనగల్లు ఆగస్టు 5 ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యానాయక్ ఆరో వార్డులోని బీసీ కమ్యూనిటీ హాల్‌ను బుధవారం సందర్శించారు. హాల్ పరిసరాలను స్వయంగా పరిశీలించిన ఆయన, అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తను వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు.చైర్మన్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది హాల్ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజలు వినియోగించే కమ్యూనిటీ హాల్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా నిరంతరం నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రతి ఒక్కరూ సంరక్షించాల్సిన బాధ్యత ఉందని, కాలనీవాసులు కూడా పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని డాక్టర్ పత్యానాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, కాలనీవాసులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా నిలిచి న్యాయాన్ని బతికించాలి

## మక్తగూడ ఉప సర్పంచ్ రాములు గౌడ్

### నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు



కొత్తూర్ ఆగస్టు 05 (లోకల్ గ్రైడ్)పేదలకు అండగా నిలిచి న్యాయాన్ని బతికించాలని మక్తగూడ ఉప సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు. బుధవారం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని,యువత పెడదోవ పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సిఐని కోరినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బీటెక్ రాందాస్,కట్నా శ్రీను,శివ లింగం,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులు నింపాలనేది లక్ష్యం



కొత్తూర్ ఆగస్టు 05 (లోకల్ గ్రైడ్)గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులు నింపాలనేది లక్ష్యం అని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ఎస్సీ వాడలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి, మీనాక్షి దశరథ్ నాయక్,ఉప సర్పంచ్ లు రాములు గౌడ్,శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ రవి నాయక్,కాట్న రాజు, వార్డు సభ్యులు పవిత్ర జయందర్ రెడ్డి,స్వాతి రాజేష్, జార్జి రెడ్డి,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ చిర్ర రాజు,చిర్ర సుధాకర్,చిర్ర దర్శన్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,పెండ్లిమడుగు రాజు, కృష్ణ,శ్రీను,చిర్ర దర్శన్,మోహన్ నాయక్,దర్శన్,కృష్ణ,అనిల్, వంశీ,శ్రీను,శ్రీశైలం,జంగయ్య, శేఖర్ రెడ్డి,దయానంద రెడ్డి, భరత్ రెడ్డి,దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి,భాను,పవన్,శ్రీను,రఘు,తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్న జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



లోకల్ గైడ్ ఆగస్టు 05 మహబూబాబాద్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ 05-08-2026 తేదీన మధ్యాహ్నం 12.00 గంటలకు మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆగస్టు నెల మొత్తం జిల్లాలో సైబర్ నేరాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాలను నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్‌లు, ఓటీపీ, కేవైసీ, సోషల్ మీడియా, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు."సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు -- ఆలోచించు -- నిజం నిర్ధారించు -- సైబర్ భద్రత పెంచు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా 05-08-2026 నుండి ఆగస్టు నెల పొడవునా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, గ్రామ పంచాయతీలు మరియు సాధారణ ప్రజల భాగస్వామ్యంతో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

**క్రమశిక్షణ, సమయపాలనతో విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ కే. హైమావతి ఆదేశం**



సిద్దిపేట, ఆగస్టు 5(లోకల్ గైడ్): ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆదేశించారు. బుధవారం సిద్దిపేట టిటిసి భవనంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, హైస్కూల్ హెడ్‌మాస్టర్లు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె విద్యాశాఖ పనితీరును సమీక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) లక్ష్యానికి అనుగుణంగా జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు పోటీ ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో నమోదు తక్కువగా ఉండడంపై ప్రశ్నించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల పనితీరు, ప్రజల్లో విశ్వాసం పెరగకపోవడం వల్లే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడం లేదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూనే ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు (ఫీ=హా) వివరాలు, సీఆర్పీల హాజరు వివరాలు ప్రతిరోజూ సమర్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై నెలన్నర గడిచినా పాఠ్యాంశాల బోధన ఆశించిన స్థాయిలో లేదని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆధార్ అప్‌డేట్‌ను వెంటనే పూర్తి చేయాలని, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి చేర్పించాలని ఆదేశించారు. విద్యాబోధనతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులకు అదనపు బోధన అందించాలని సూచించారు.చదువుతో పాటు క్రీడలు, యోగ, ధ్యానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి విద్యార్థి శారీరక, మానసికంగా దృఢంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నాటికి యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందరికీ అందేలా చూడాలని ఆదేశించారు.విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేలా నాణ్యమైన బోధనతో పాటు కెరీర్ గైడెన్స్ కూడా అందించాలని, విద్యారంగంలోని అన్ని సూచికల్లో సిద్దిపేట జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా పనిచేయాలని కలెక్టర్ కే. హైమావతి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఏఎంఓ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించాలి

**సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ కే. హైమావతి**




సిద్దిపేట, ఆగస్టు 5(లోకల్ గైడ్): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం దుబ్బాకలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, వంటశాల, స్టోర్‌రూమ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న బిర్యానీ రైస్, బాయిల్డ్ గుడ్డు కూర, ఆలూ కుర్మా, రసం, పెరుగును పరిశీలించిన కలెక్టర్, బిర్యానీ నాణ్యత సంతృప్తికరంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. క్యారెట్, పుదీనా, బగారా దినుసులు సమపాళ్లలో వేసి నాణ్యతతో వండి విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు.స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, ప్రతిరోజూ కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల హాజరు ఆధారంగా ఫుడ్ కమిటీ సమక్షంలో వంట సరుకులు పంపిణీ చేసి నాణ్యమైన ఆహారం తయారు చేయాలని సూచించారు. వంటగది, స్టోర్‌రూమ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, మురుగునీరు నిల్వ కాకుండా, ఈగలు, దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జ్వరం లేదా జలుబు లక్షణాలు కనిపిస్తే పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని, అవసరమైతే వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.గురుకులంలో బియ్యం నాణ్యతపై ఫిర్యాదు రావడంతో వెంటనే డీసీఎస్ఓతో ఫోన్‌లో మాట్లాడి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే గురుకులంలో ఉన్న ఇతర సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 5: లోకల్ గైడ్:సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి శాశ్వత కృషి రైతులకు సకాలంలో నీరు అందేలా కాలువల పూడికతీత

**విద్య ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు**

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల బాధ్యత కీలకం**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ)గ్రామాలలో మంచినీటి సమస్యల పరిష్కారానికి శాశ్వత కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండల సర్వసభ్య సమావేశం సమావేశ మందిరంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలు హాజరయ్యారు. సమావేశంలో సర్పంచులు గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామాలలో తాగునీటి సమస్యలను సర్పంచులు ప్రస్తావించగా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల త్రాగునీటికీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత డి ఈ, ఏ ఈ లకు విప్పు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మండలంలో రైతులకు సకాలంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా నిరందించేలా పూడికతీతలు తీసి నీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత 40, 50 సంవత్సరాలుగా కాలువలు కూడుకుపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కున్నారని దాదాపు 2000 ఎకరాలకు నీరు అందేలా నూతనంగా ఎన్నికైన సర్పంచుల సహకారంతో జెసిబిల తో కాల్వలను కూడిక తీపించడం జరిగిందని వివరించారు. అలాగే నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులైన వాష్రూమ్స్, ప్రహరీల నిర్మాణం, పాస్ ఏరియాల, మంచినీటి సౌకర్యాల కల్పనకు కృషి చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో సుల్తానాబాద్ మండల టాపర్ గా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సిరివల్లి క 585 మార్కులతో జిల్లా టాపర్గా నిలిచారని ఇంటర్మీడియట్ లో వి సౌమ్య 1000 మార్కులకు 994 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలవడం గర్వకారణమని తెలిపారు. వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచే విధంగా సర్పంచులు కృషి చేయాలని సూచించారు. విద్య రంగంపై జిల్లా కలెక్టర్ ప్రతీక దృష్టి సారించడం వల్లే ఫలితాలుసాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనపై లిఖితపూర్వకంగా ఎం ఈ ఓ ఎం పీ డీ వో లకు సర్పంచ్ లు దరఖాస్తులు వ్రాసి అందించాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశం వివిధ అంశాలపై కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తాసిల్దార్,బషీరుద్దీన్,ఎంపీడీఓ దివ్య ధర్షన్ రావు,మండలంలోని సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్ లు,చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, మురళీధర్ రావు, భాస్కర్ రెడ్డి, నమని రాజిరెడ్డి,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఒక విద్యార్థి అబ్దుల్ కలాం కావాలి

కందుకూరి బాలరాజు



నారాయణపేట ఆగస్టు 5: ప్రతి ఒక విద్యార్థి అబ్దుల్ కలాం కావాలని సరస్వతి శిశుమందిర్ విద్యా పీఠం పాలమూరు విభాగ సహ కార్యదర్శి కందుకూరి బాలరాజు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిశు మందిరం లో రెండు రోజుల పాటు నిర్వహించిన గణిత విజ్ఞాన మేళా బుధవారం ముగిసిం ది. విజ్ఞానమేలలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి శిశు వర్గ 82, బాలవర్గ 102, కిశోర వర్గ123 గురు విద్యార్థులు, ఆచార్యులు 30 గురు, ప్రబంధకులు 38 గురు మొత్తం 375 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ మేల లోవిజ్ఞాన శాస్త్రం నుండి 5 విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, క్విజ్, పత్ర సమర్పణ, 15 ప్రయోగా లు, వేద గణితం నుండి క్విజ్, గణిత నమోనాల ప్రదర్శన, గణిత పత్ర సమర్పణ, ప్రయోగాత్మక స్పర్ధ, సంస్కృతి బోధ పరియోజన నుండి క్విజ్, కథా కథనం, పత్ర సమ ర్పణ, మట్టితో విగ్రహాల, జంతువుల తయారీ, జానపద నృత్యం అంశా లలో శిశు వర్గ, బాలవర్గ, కిశోరవర్గ, వారికి విడివిడిగా పోటీలు నిర్వహించారు.ఈ పోటీల ను 60 మంది ప్రభుత్వఉపాధ్యాయులు, ప్రబంధ కార్మిక సభ్యులు ప్రయోగా లను పోటీలను నిశితంగా పరిశీలించి, నిష్ప క్షపాత ముగా జడ్జిమెంట్ చేయడం జరిగిందనీ తెలియజేశారు.ఈ సంద ర్భంగా ముఖ్య వక్త సర స్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ్ సహ కార్యదర్శి కుందూరి బాల రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక అబ్దుల్ కలాం లాగా కావాలని మన దేశంలో శాస్త్ర పరిజ్ఞానానికి సాంకేతిక ఎక్కువ ప్రాధాన్య త ఇస్తుందని కావున మీరు దృఢ సంకల్పంతో ముందు కు సాగాలని ప్రతి పిల్లవా డు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మన ఋషుల, విజ్ఞాన శాస్త్రవేత్తల పరం పరం మీరు కొనసాగిం చాలని నన్ను జాతీయవా దాన్ని, మన దేశ సంస్కృతిని, మన ఋషుల, సైంటి స్టులకు గొప్పతనాన్ని ఈనా టి విద్యార్థులకు అందించా లని మన కేంద్ర ప్రభుత్వం ముందు వెళ్తుందన్నారు. ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు అని ఈరోజు మనకు బహుమతి రాలే దని నిరుత్సాహ పడకుండా సంకల్పంతో ముందుకు సాగుతూ ఏదో ఒక రోజు మీరు సాధిస్తారన్నారు. ఈ విజ్ఞానమేలలో గెలుపొంది న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియ జేస్తూ, మరిన్ని మెలకువలు పాటిస్తూ ప్రాంత స్థాయిలో బహుమతులు సాధించాల ని అన్నారు.ఈ కార్యక్రమం లో సరస్వతి విద్యాపీఠం నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకాపు రతంగాపాండు రెడ్డి, జిల్లా అధ్యక్షులుగోపన్ బాయ్ బాలరాజు, మున్సిపల్ చైర్మన్ శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల, పాఠశాల ఉపాధ్యక్షులు గుడిపల్లి రాఘవేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దూస సీతారాములు, ప్రబంధకా రిణి సభ్యులు, పాఠశా ల కార్యదర్శి బాలమురళి, శిశు మందిరాల సరస్వతీ విద్యాపీఠం పాలమూ రు శైక్షణిక్ ప్రముఖ్ కృష్ణ మోహన్, జిల్లా ఉపాధ్య క్షులు లక్ష్మయ్య గౌడ్, జిల్లా కోశాధికారి సత్యనారాయ ణ గారు, కొల్లంపల్లి రామ్ రెడ్డి,ప్రధానాచార్యులు దత్తు చౌదరి , వివిధ శిశు మంది రాల పాఠశాలల ప్రధానా చార్యులు, ఆచార్య, మాతాజీలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 20న సుల్తానాబాద్ లో జరిగే ఏఐటీయూసీ పెద్దపలి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి

ఉద్యోగ. కార్మిక వర్గానికి ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వైవి రావు జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ)ఏఐటీయూసీ పెద్దపెల్లి జిల్లా నాలుగవ మహాసభలను సుల్తానాబాద్ కేంద్రంలో ఈ నెల 20వ తేదీన. యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరుగుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వైవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలిపారు.ఈ మహాసభకు సిపిఐ జాతీయ నాయకులు ఉమ్మడి రాష్ట్రాల శాసనసభ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాలరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరు అవుతున్నారు.ఈ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకోవడానికి మహాసభలో కార్మిక ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన ఉద్యమ రూప కల్పన జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు మధ్యాహ్న భోజనం ఆశ అంగన్వాడి హమాలి ఐకెపి రైస్ మిల్ గోదాం రైల్వే పోస్టల్ ఎల్ఐసి ఎన్టిపిసి ఆర్టీ సీ సివిల్ సప్లై సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం హాజరుకావాలని 20వ తేదీన 10 గంటలకు సుల్తానాబాద్ ఐబి నుండి మహాసభ ప్రాంగణం వరకు జరుగుతుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అభినందనలతో కడారి సునీల్ పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో (కంటి పరీక్షలు) చెక్ అప్ క్యాంప్ నిర్వహించినారు




మధిర,ఆగస్టు5: లోకల్ గైడ్:ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ప్రిన్సిపల్ జి.శంకర్ ఆధ్వర్యంలో కళాశాల కు శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ ఖమ్మం వారి చేత ఉచిత ఐ చెక్ అప్ క్యాంప్ నిర్వహించినారు. డాక్టర్స్ రాఖ ఇష్రత్, డి లెనిన్, బి అనిల్, దీ విక్రమ్, భీష్మ ప్రియ, పల్లవి విద్యార్థినీ విద్యార్థులకు ఐచకప్ చేసి కంటి విషయంలో వారు తీసుకునే జాగ్రత్తలను తెలియజేసినారు. కంటి చూపు కొరకు మనం తీసుకునే ఆహార పదార్థాలు, వాటి నుంచి లభించే పోషక పదార్థాలు కంటికి ఎంతో మేలు చేస్తాయని డాక్టర్స్ తెలియజేశారు. ఎన్ఎస్ఎస్‌దీ తౌరియా, =జఀ సాంబయ్య, ఖ.కృష్ణ,+ విక్రమ్, దీ ఉపేందర్, అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని ఉన్నారు

## నిర్మానుషంగా మారిన వైరా రింగ్ రోడ్ సెంటర్ ప్రాథమికంగా తెరుచుకున్న ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే

**వైరా రింగ్ రోడ్డు సెంటర్ - సోమవారం గ్రీన్ ఫీల్డ్ వరకు తగ్గిన వాహన రద్దీ**



ఖమ్మం జిల్లా వైరా , లోకల్ గైడ్,ఆగస్టు 05ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు లోడ్ టెస్టింగ్ పూర్తి కావడంతో, ఖమ్మం సమీపంలోని తల్లంపాడు ఎంట్రీ పాయింట్ నుంచి దేవరపల్లి వరకు వాహనాల రాకపోకలను అధికారులు ప్రాథమికంగా అనుమతించారు. అధికారిక ప్రారంభోత్సవం: చీనాా× ఉన్నతాధికారుల సమక్షంలో త్వరలోనే ఎక్స్‌ప్రెస్‌వే అధికారిక ప్రారంభోత్సవం జరగనుంది. అధికారిక ప్రారంభం పూర్తయిన తర్వాతే టోల్ వసూలు ప్రారంభమవుతుంది. ఈ 162 కిలోమీటర్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి రావడం వల్ల హైదరాబాద్ నుంచి విశాఖపట్నం, రాజమండ్రి, ఒడిశా వైపు వెళ్లే వాహనదారులకు సుమారు 60 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు 2 నుంచి 3 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. భారీ వాహనాలు ఖమ్మం నగరం మరియు వైరా టౌన్ లోపలికి రాకుండా నేరుగా బైపాస్ గుండా వెళ్లే వెసులుబాటు కలగడంతో ఖమ్మంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గనుంది.

## సిద్దిపేట కమిషనరేట్‌లో 15 రోజుల పాటు సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**డీజే సౌండ్లపై నిషేధం, అనుమతి లేకుండా సభలు--ర్యాలీలకు వీల్లేదు**



సిద్దిపేట, ఆగస్టు 5(లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఆగస్టు 6 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 21 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు.ఈ ఉత్తర్వుల ప్రకారం కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. బంద్‌ల పేరుతో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు లేదా కార్యాలయాలను బలవంతంగా మూసివేయించే ప్రయత్నాలు, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ఆగస్టు 6 నుంచి 21 వరకు భారీ శబ్దాలతో డీజే సౌండ్ వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు శబ్ద కాలుష్యం వల్ల ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మైక్ సెట్ వినియోగించాల్సి వస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహించడం లేదా డీజే సౌండ్ వినియోగించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై భారతీయ న్యాయ సంహిత (దీచీా), సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ యాక్ట్--1861 నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.

## మధిర నుండి ఆత్కూర్ వరకు రహదారి వెడల్పు



ఖమ్మం జిల్లా మధిర , లోకల్ గైడ్,ఆగస్టు 05 మధిర నుండి ఆత్కూర్ రింగ్ సెంటర్ నుండి ఆర్ అండ్ బి రోడ్డుకు రెండు వైపులా 50 అడుగుల వరకు స్థలాన్ని జెసిబి లతో రెండు వైపులా ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్న ఆర్ అండ్ బి మరియు పోలీస్, మున్సిపాలిటీ అధికారులు. ఆత్కూరు నుండి అండర్ గ్రౌండ్ కేబుల్ వర్కు మరియు ఫోర్ లైన్స్ రోడ్డు విస్తీర్ణ పనులకు గతంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 19 కోట్లతో శంకుస్థాపన చేశారు. దీంతో రోడ్డుకు అటు ఇటు 50 అడుగులు రోడ్డును విస్తరణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## ములుగు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

గడ్డం క్రాంతి కుమార్ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక



ములుగు, లోకల్ గైడ్ :-ములుగు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం క్రాంతి కుమార్ కానిస్టేబుల్, ఉపాధ్యక్షులుగా తాజుద్దీన్ ఎస్.ఐ.కృష్ణ ప్రసాద్ ఎస్.ఐ,కార్యదర్శిగా దారం సురేష్ కుమార్ ఇన్స్పెక్టర్, జాయింట్ సెక్రటరీగా పసుపులేటి నరేష్ హెడ్ కానిస్టేబుల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విజయ్ హెడ్ కానిస్టేబుల్, ట్రెజరర్ గా సర్వేశ్వర్ రావు కానిస్టేబుల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ ఉన్నతాధికారులు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ మరింత కృషి చేయాలని సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్ మాట్లాడుతూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# అమృత్ పైప్ లైన్ వేసే క్రమంలో గట్టేపల్లి పైప్ లైన్ పగిలి నీటి సరఫరాకు అంతరాయం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ )పట్టణములో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున నూతన అమృత్ పైప్ లైన్ వేసే క్రమంలో గట్టేపల్లి పైప్ లైన్ పగిలి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడగా నేడు చైర్పర్సన్ కమిషనర్ పర్యవేక్షించి పైప్ లైన్ లీకేజీ పనులు మున్సిపల్ సిబ్బందిచేయుద్ధప్రాతిపదికన పూర్తి చేయించడైనది. రేపటినుండి యథావిధిగా మంచినీటి సరఫరా పట్టణంలో చేయబడును. అదేవిధంగా నేడు శివాలయం వద్ద రోడ్డుపై ప్రజలకు వాహనముల నుండి ఇబ్బందులు లేకుండా ఉండుటకై ప్రభుత్వ విప్ శాసనసభ్యులు పెద్దపల్లి చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు చైర్పర్సన్ విరుదు రాధాకృష్ణ పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాలు నివారించుటకై ప్లాస్టిక్ స్పీడ్ బ్రేకర్లు బిగించడైనది.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ విరుదు రాధాకృష్ణ, కమిషనర్ టి రమేష్, వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు గాజుల రాయమల్లయ్య, ఉట్ల వర ప్రదీప్, సిద్ద తిరుపతి,తొగరికొండ ప్రభాకర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.



# భూరీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, ఆగస్టు 5 లోకల్ గైడ్ జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ యజమానులు రైతులు భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీని ద్వారా భూ సరిహద్దు వివాదాలు తగ్గి భూమిపై ఉన్న రైతులకు ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుందని కాబట్టి రైతులు ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర పరిశీలనలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), గాంధారి తహసీల్దార్, సర్వే బృంద సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై చైతన్య జ్యోతి.. శాస్త్రీయ ఆలోచనకు షరీఫ్ పాషా కృషి

ప్రజల్లో మానవతా విలువలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 5 : సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న మూఢనమ్మకాల కారణంగా ప్రజలు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటి నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, రాధా రంగా మిత్రమండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల ద్వారా మూఢనమ్మకాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం, మానవతా విలువలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించే దిశగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో శాస్త్రీయ ఆలోచన పెంపొందితేనే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన అన్నారు.“మూఢనమ్మకాలను వీడదాం... శాస్త్రీయ ఆలోచనను అలవరచుకుందాం... మానవత్వాన్ని పెంపొందిద్దాం” అనే నినాదంతో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. సమాజంలో మూఢ విశ్వాసాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి, చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని షేక్ షరీఫ్ పాషా పిలుపునిచ్చారు. ఆయన చేపడుతున్న సామాజిక చైతన్య కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# వ్యవసాయ పంట కుంటలతో రైతులకు బహుళ ప్రయోజనాలు -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, ఆగస్టు 5 లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోతాయిపల్లి ఖుర్దు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన వ్యవసాయ పంట కుంటను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట కుంట ద్వారా బహుళ ప్రయోజనాలు పొందుతున్న రైతు ప్రతాప్ రెడ్డిని అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంట కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని సంరక్షించడంతో పాటు ఎండాకాలంలో సాగునీటిగా వినియోగించుకోవచ్చని తెలిపారు.పంట కుంటల ద్వారా చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంతో పరిసర ప్రాంతాల్లోని బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణ, మచ్యా సంపద, భూగర్భ జలాల పెంపు వంటి అనేక ప్రయోజనాలతో రైతుల ఆదాయం పెరిగి సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని వివరించారు.జిల్లాలోని రైతులందరూ తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ వ్యవసాయ భూముల్లో పంట కుంటలను నిర్మించుకుని బహుళ ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్. డి ఆర్ డి ఏ దామోదర్ రెడ్డి. ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

# కారు, బైక్ డీకొని ఒకరు మృతి



గండిపేట, ఆగస్టు 5 (లోకల్ గైడ్): కారు బైక్ డీకొని ఒకరు మృతిచెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మృతుడు సోడా ప్రవీణ్ (33)శేరిలింగంపల్లి మండల న్యూ హాఫీజ్పేట్ నివాసి కాగా ఒక ప్రైవేటు సంస్థ లో సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు, బుధవారం అర్ధరాత్రి గచ్చిబౌలి సమీపంలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు పై మృతుడు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా, వెనుక ఉన్న నిర్లక్ష్యంగా కారు అతి వేగంగా వచ్చి ఢీకొన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది, ఈ ప్రమాదంలో మృతుడు కి తలకు గాయాలు కావడంతో ఆస్పత్రి తరలించే లోపు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తము ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటన పై నార్సింగి పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

# కిస్మత్పూర్ లో తల్లిపాల వారోత్సవాలు



గండిపేట్, ఆగస్టు 5 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ పరిధిలో ఐదవ సెక్టార్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యం లో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన గంట లోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని ఆమె తల్లులకు సూచించారు. ముర్రుపాల తో రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఆమె అన్నారు. ఎం ఎల్ హెచ్ పి వైద్య అధికారి శ్రీవాణి మాట్లాడుతూ.... తల్లి పాలు సమతూలమైన పోషకాలు ఉంటాయని ఆమె తెలిపారు. తల్లి బిడ్డకు పాలు ఇచ్చే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై తల్లులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తీసుకోవలసిన ఆహారం విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సరస్వతి, లలిత ఏఎన్ఎం కళావతి ఆశ వర్కర్లు విజయ, విజయలక్ష్మి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు ‘అన్నదానం’




నారాయణపేట, ఆగస్టు 5: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగాబుధవారం నారా యణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో టీపీసీ సీ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి సహకారం తో మార్కెట్ కు వచ్చిన రైతులకు, హమాలీలకు లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరినారాయణ్ బట్టడ్, క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ లు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డుకు వివిధ ప్రాంతాల నుంచి పంటలను తీసుకు వచ్చిన రైతులకు, స్థానిక హమాలీలు, కూలీలు, నిరుపేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోనా, సభ్యులు లయన్ కన్నా జగదీష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం... జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

రైతుల సమక్షంలోనే పారదర్శకంగా భూ రీ సర్వే నిర్వహిస్తాం

రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత కలుగుతుందిపాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామసభలో భూ రీ సర్వే పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



నేలకొండపల్లి, ఆగస్టు- 05 : లోకల్ గైడ్:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను పూర్తిగా పరిష్కరించి శాశ్వతమైన, పారదర్శకమైన భూ రికార్డులను రూపొందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టివిఎస్ స్పష్టం చేశారు.పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం భూ రీ-సర్వే పై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పాల్గొని రైతులకు, గ్రామ ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రజలు భూ సర్వే పై అడిగిన పలు సందేహాలకు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టివిఎస్ మాట్లాడుతూ గ్రామంలో ముందుగా రెవెన్యూ గ్రామ సరిహద్దులను పూర్తిగా ఖరారు చేస్తున్నామని, అనంతరం ప్రభుత్వ భూములు, భూసేకరణ జరిగిన ప్రాంతాలు, ఇతర ప్రత్యేక భూములను గుర్తించి వేరు చేస్తున్నామని వివరించారు. తరువాత మాత్రమే వ్యవసాయ భూములు, రైతుల వ్యక్తిగత భూములను క్షేత్రస్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో కొలిచి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కొన్నారని తెలిపారు. కొంతమందికి తక్కువ విస్తీర్ణం నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని చెప్పారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు 48గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో పారదర్శకంగా జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని విశ్వసించి భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.కాకరవాయి, బేతుపల్లి గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించిన సందర్భం గుర్తుచేస్తూ, అందుకే ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి వివరాలను తెలియజేస్తున్నామని చెప్పారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి 60 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని



పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఆనతరం నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి తహసీల్దారు రాంప్రసాద్, ఎంపిడివో ఎర్రయ్య, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం.....జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, ఆగస్టు 5: లోకల్ గైడ్;ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయని, పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలైజేషన్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని చెప్పారు. ప్రత్యేక పరిశీలనలో జిల్లాలో 95,740 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినట్లు, 33,134 మంది మరణించినట్లు గుర్తించామని తెలిపారు. 42,814 మంది ఓటర్లు మ్యాపింగ్ పూర్తి కాలేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ను విడుదల చేసిందని తెలిపారు. ఆగస్టు 10, 2026 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్తో పాటు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 19 క్రొత్త పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. కొత్త పోలింగ్ స్టేషన్లను వీలైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్లు స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు,జి.సూర్య నారాయణ, బీ.ఆర్.ఎస్. ప్రతినిధులు ఎం.రమేష్, బి వేణుగోపాల్, సిపిఎం డి.తిరుపతి రావు, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, ఆప్, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సైబర్ నేరాలపై చైతన్యం.. జాగ్రత్తలే రక్షణ: సీఐ మహేష్




మిడ్జిల్ ఆగస్టు 5 (లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఐ మహేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం వల్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.అనంతరం పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలను వివరించి, చిన్నారుల రక్షణ కోసం రూపొందించిన ఈ చట్టంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని చెప్పారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీజీహెచ్?లో దారుణం.. ఆస్పత్రి డ్రైనేజీలో నవజాత శిశువు మృతదేహం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 05: నిజామాబాదు జిల్లా కేంద్రం ప్రభుత్వ జనరల్ హాస్పత్రి ప్రాంగణంలోని డ్రైనేజీలో నవజాత శిశువు మృతదేహం లభ్యం అయింది. జీజీహెచ్?లో దారుణం చోటు చేసుకుంది. నిత్యం వైద్యుల పర్యవేక్షణ, సెక్యూరిటీ గార్డులు నిఘాలో ఉండే ఆస్పత్రి ప్రాంగణంలోని డ్రైనేజీలో శిశువు మృతదేహం లభ్యమవడం కలకలం రేపింది.. మృతి చెందిన ఆ నవజాత శిశువు ఎవరై ఉంటారు..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జీజీహెచ్? ఆస్పత్రి కి నిత్యం వేల సంఖ్యలో రోగులు, వారికి సంబంధించిన వారు వస్తూపోతూ ఉంటారు. రోజూ 1500లకు పైగా ఓపీ ఉంటోంది. అలాగే గర్భిణుల కోసం ప్రత్యేక వార్డు ఉంది. నిత్యం సెక్యూరిటీ సిబ్బంది సైతం పర్యవేక్షిస్తుంటారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆస్పత్రిలో డెలివరీ అయిన ఓ నవజాత శిశువు మృతదేహం డ్రైనేజీలో కనిపించడం అందరినీ విస్తుపోయేలా చేసింది. ఆస్పత్రికి వచ్చే ప్రతి గర్భిణి వివరాలు రికార్డుల్లో ఉంటాయి. అలాగే నవజాత శిశువులు జన్మించిన తర్వాత వారి వివరాలు సైతం నమోదు చేస్తారు. అయినప్పటికీ వైద్యసిబ్బందికి, అధికారులకు సమాచారం లేకుండా నవజాత శిశువు మృతదేహం బయటకు వెళ్లడం చర్చనీయాంశంగా మారరింది.జీజీహెచ్?లో గతంలో గైనిక్?, పిడియాట్రిక్?కు సంబంధించి విభాగాలు ఉండేవి. అక్కడే డెలివరీలు, పరీక్షలు జరుగుతుండేవి. అయితే బస్టాండ్?కు ఎదురుగా నిర్మించిన కొత్త భవనానికి ఈ రెండు విభాగాలను మార్చేశారు. సుమారు 12ఏళ్ల వరకు చిన్నారులకు చికిత్సలు, డెలివరీలు, బాలింతలకు సంబంధించిన పరీక్షలన్నీ ఈ కొత్త భవనంలోనే జరుగుతున్నాయి. అయితే డెలివరీ కొత్త భవనంలో జరుగుతుండగా.. జీజీహెచ్? ఆవరణలో నవజాత శిశువు మృతదేహం లభ్యమవడం చర్చనీయాంశమైంది. ఆస్పత్రిలో 60 మంది వరకు సెక్యూరిటీ సిబ్బంది నిత్యం ఆయా విభాగాలను పర్యవేక్షిస్తుంటారు. ఈ సందర్భంగా వన్? టౌన్? పోలీసులు మాట్లాడుతూ.. నవజాత శిశువు మృతదేహం వివరాలు తెలిస్తే 8712659714లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# జనరల్ న్యూస్

గురువారం - 06- ఆగస్టు- 2026

## 15వ వార్డులో తల్లిపాల వారోత్సవాలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటి15వ వార్డు టేకులబస్తిలోని అంగన్వాడీ కేంద్రంలో వార్డు కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపవైజర్ ప్రభావతి మాట్లాడుతు తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అన్నారు.గర్భిణీ మహిళలు ఆకుకూరలు,పాలు,పండ్లు అన్నిరకాల సమతూల్యత ఆహారం తీసుకోవాలని,బిడ్డ పుట్టగానే మొట్టమొదటి పాలను బిడ్డకు త్రాగించాలని సూచించారు.ఈ కార్యకరమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,ఆయా కమల,ఆశ కార్యకర్త సుజాత,అంగన్వాడీ టీచర్లు ముత్యాలు,రాజేశ్వరి,విజయలక్ష్మి,పద్మావతి,పరమేశ్వరి,అనురాధ,పలువురు గర్భిణీలు,బాలింతలు, తల్లులు,పిల్లలు బస్తి వాసులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రానున్న డా. విశారదన్ మహారాజు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ: ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు , ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్ వెల్లడించారు బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ధర్మా సమాధి పార్టీ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో మల్గ యాదయ్య, ధర్మ సమాజ్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి, వినోద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

తిమ్మాజిపల్లి తండా ప్రాథమిక పాఠశాల సందర్శన

విద్యార్థులతో ముచ్చటించిన సర్పంచ్





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల కడియాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాజి పల్లి తండా లోని ప్రాథమిక పాఠశాలను కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ సందర్శించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో వారి విద్యాభ్యాసం గురించి తెలుసుకోవడం మరియు పాఠశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించాము.విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని రాజు నాయక్ చౌహాన్సర్పంచ్ అన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సైబర్ జాగృత దివస్‌లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ చేసేందుకు విద్యార్థులు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.వ్యాపార,పెట్టుబడి మోసాలు,నకిలీ స్టాక్ ట్రేడింగ్ ఆప్స్,క్రిప్టో కరెన్సీ పేరుతో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి సైబర్ మోసగాళ్లు పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నారని,యూట్యూబ్ వీడియోస్ లైక్ చేయడం గూగుల్ రివ్యూస్ ఇవ్వడం పేరుతో ముందు డబ్బు కట్టించుకోవడం,తక్కువ ధరకు వస్తువులు అని ప్రకటనలు ఇచ్చి డబ్బు తీసుకొని సరుకు పంపకపోవడం లాంటి మోసాలు చేస్తున్నారని ఇలాంటి సైబర్ మోసాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ మోసాలు జరిగినట్లు అనుమానం వస్తే వెంటనే1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని,ఛఛఛ.ఛిఎవతీఛతీఊఎవ.స్త్రశీజ.ఱఅ అనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.తెలియని లింకులను క్లిక్ చేయవద్దని,ఓటిపి,పిన్ నెంబర్,పాస్వర్డ్ లాంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోను పంచుకోవద్దని,వాట్సాప్ టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఇన్వెస్ట్ మెంట్,జాబ్ ఆఫర్లను నమ్మవద్దని సూచించారు.విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని,బాధితులు కాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు కంచు కోటగా రూరల్ నియోజక వర్గం

ఎమ్మెల్యే డా : ఆర్. భూపతి రెడ్డి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 05: నిజామాబాద్ రూరల్ నియోజక వర్గాన్ని కాంగ్రెస్‌కు శాశ్వత కంచుకోటగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే డా.ఆర్. భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల కిషన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన మండల కమిటీని అభినందించారు.పార్టీ బలోపేతంపై ప్రతి కార్యకర్త ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.పార్టీ బలోపేతం, రాష్ట్ర రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వ వైఖరి, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మెల్యే సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయంగా చైతన్యవంతమైన ఇందల్వాయి మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కష్టానికి తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి, కర్నా మోహన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. 'నేను డాక్టర్ కాబట్టి సున్నితంగా ఉంటానని అనుకోవద్దు.. మంచివారికి మంచివాడిని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవారి పక్షాన ఎప్పుడూ నిలబడతాను' అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతోందని, రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలపై ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ సాయరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, నాయకులు నవీన్ గౌడ్, బాల్ రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్య నగర్ కాలనీ అధ్యక్షుడిగా ఐదోసారి ఏకగ్రీవ ఎన్నిక

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం.. శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు, నాయకులు




కుత్బుల్లాపూర్, ఆగస్టు 05( లోకల్ గైడ్ ప్రతినిధి)131వ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ కాలనీ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కాలనీ వాసులు, మిత్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. వరుసగా ఐదోసారి అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానికుల సంక్షేమం కోసం గతంలో చేపట్టిన సేవలను గుర్తిస్తూ కాలనీ వాసులు మరోసారి నాయకత్వ బాధ్యతలను అప్పగించినట్లు పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతతో పాటు వేగానికి ప్రాధాన్యత ఇవ్వాలి:

--- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 5: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిమితులకు లోబడి, నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా వనపర్తి మండలం రాజపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎండి ఆరా తీయగా.. గ్రామంలో మంజూరైన 34 ఇందిరమ్మ ఇళ్లకు 34 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు, ఇండ్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు హౌసింగ్ పీడీ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎక్కువ ఎత్తుతో కూడిన బేస్మెంట్ నిర్మించుకోవడం, పరిమితికి మించి స్లాబ్ సైజు పెంచుకోవడం వంటివి చేయవద్దని సూచించారు. అలా చేస్తే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని సూచించారు. కాబట్టి లబ్ధిదారులు పరిమితులకు లోబడే నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం లబ్ధిదారులు గంధం నాగమ్మతో పాటు మరో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను సందర్శించి, పరిశీలించి వారితో నేరుగా మాట్లాడారు. నిర్మాణ వ్యయం, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై ఆరా తీశారు. అలాగే ప్రస్తుతం మార్కెట్లో సిమెంట్ బస్తాలు, ఇనుప సామగ్రి ధరలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్‌ను ప్రభుత్వం రాయితీ ధరలకు లబ్దిదారులకి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై లబ్ధిదారుల అభిప్రాయాలను కూడా తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో గృహ నిర్మాణ శాఖ పీడీ విటోభా, ఇతర అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి. జుఅం

బోనాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి

పీసీసీ చీఫ్? మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 05: బోనాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్?కుమార్? గౌడ్? అన్నారు. నిజజామాబాదు టీఎన్జీవోస్? ఆధ్వర్యంలో నగరంలోని పాత కలెక్టరేట్? వద్ద నవదుర్గా ఆలయంలో బుధవారం బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బోనమెత్తారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు మహేష్? కుమార్? గౌడ్?, అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్య నారాయణ, మేయర్? ఉమారాణి, మాజీ మేయర్? సంజయ్? తదితరులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు కేశ వేణు, శేఖర్ గౌడ్,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, రామకృష్ణ, దయాకర్ గౌడ్, మాజీ మేయర్? ధర్మపురి సంజయ్?, టీఎన్జీవోస్? నిజామాబాద్? అధ్యక్షుడు సుమన్?కుమార్?, కార్యదర్శి నేతికుంట శేఖర్?, ప్రతినిధులు పెద్దోళ్ల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీఎన్జీవోస్ ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. బోనాల ఊరేగింపులో పోతారాజుల విన్యాసాలు అలరించాయి.

## అండర్- 16 క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.యువత క్రీడా పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మేకల అభినవ్ నల్లగొండలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌ల ప్రారంభం అయ్యాయి. ఈ మ్యాచ్ లను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ క్రికెటర్లలో ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ లీగ్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.మ్యాచ్‌ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, డీకేఎస్‌వో అక్బర్, అసోసియేషన్ సభ్యుడు షఫీయుద్దీన్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అండర్-16 లీగ్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్-16 రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఇటువంటి లీగ్ పోటీలు ఎంతో దోహదపడతాయని, యువ ఆటగాళ్లకు ఇవి మంచి వేదికగా నిలుస్తాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

## బోనాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి

పీసీసీ చీఫ్? మహేష్ కుమార్ గౌడ్





నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 05: బోనాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్?కుమార్? గౌడ్? అన్నారు. నిజజామాబాదు టీఎన్జీవోస్? ఆధ్వర్యంలో నగరంలోని పాత కలెక్టరేట్? వద్ద నవదుర్గా ఆలయంలో బుధవారం బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బోనమెత్తారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు మహేష్? కుమార్? గౌడ్?, అర్బన్? ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్య నారాయణ, మేయర్? ఉమారాణి, మాజీ మేయర్? సంజయ్? తదితరులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు కేశ వేణు, శేఖర్ గౌడ్,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, రామకృష్ణ, దయాకర్ గౌడ్, మాజీ మేయర్? ధర్మపురి సంజయ్?, టీఎన్జీవోస్? నిజామాబాద్? అధ్యక్షుడు సుమన్?కుమార్?, కార్యదర్శి నేతికుంట శేఖర్?, ప్రతినిధులు పెద్దోళ్ల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీఎన్జీవోస్ ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. బోనాల ఊరేగింపులో పోతారాజుల విన్యాసాలు అలరించాయి.

## బాధిత కుటుంబాలకు పరామర్శ ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బేగుళూరు గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్ పరామర్శించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు ఆయన ఈ పరామర్శ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఇటీవల మరణించిన బొల్లి సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం కింద రూ. 5,000 అందజేశారు. అనంతరం, ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారు కొములయ్య కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ... కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబాలకు మరియు పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ చల్లూరి సదానంద చారి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బర్రి శివరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల రాజేష్, మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య, మాజీ ఎంపీటీసీ కొయ్యల శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ కారు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కారు శ్రీను, మానిపల్లి కోటేష్, కారు బాబు, మాజీ వార్డు మెంబర్ మానిపెల్లి రాజన్న, కొయ్యల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

జనరల్ న్యూస్

గురువారం - 06 - ఆగష్టు- 2026

## బెదిరింపులు, రౌడీయిజం, మోసాలు, దాడులకు పాల్పడుతున్న నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు

జవాడే గోపాల్ ఏ జాదవ్ గోపాల్‌ను చర్లపల్లి జైలుకు తరలింపు

ఇప్పటివరకు 16 క్రిమినల్ కేసులు నమోదు

ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు లోకల్ గైడ్ ఆగస్టు 5ప్రజలను బెదిరించడం, రౌడీయిజానికి పాల్పడడం, మోసాలు చేయడం, దాడులు నిర్వహించడం వంటి పలు నేరాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న జవాడే గోపాల్ ఏ జాదవ్ గోపాల్ (37), తండ్రి శేషారావు, పిట్టలవాడ, ఆదిలాబాద్‌కు చెందిన నిందితుడిపై పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) నమోదు చేసి చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్ తెలిపారు.నిందితుడిపై ఇప్పటివరకు బెదిరింపులు, రౌడీయిజం, మోసాలు, దోపిడీలు, దాడులు తదితర నేరాలకు సంబంధించి మొత్తం 16 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. పలుమార్లు కేసులు నమోదైనా తన నేరపూరిత కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న నేపథ్యంలో, ఇటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతను పరిరక్షించేందుకు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఎఎస్ నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు వెల్లడించారు.పీడీ యాక్ట్ అమలు అనంతరం నిందితుడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, పునరావృతంగా నేరాలకు పాల్పడే వ్యక్తులపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్ మాట్లాడుతూ, నేరాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా బెదిరింపులు, మోసాలు, దాడులు, రౌడీయిజం వంటి ఘటనలకు సంబంధించిన సమాచారం లేదా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో జిల్లా ముందంజ: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 5ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియ జిల్లాలో అత్యంత విజయవంతంగా సాగుతోందని, తెలంగాణ రాష్ట్రంలోనే మన జిల్లా ఐదో స్థానంలో నిలవడం ఎంతో సంతోషకరమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఆయన గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సభ్యత్వ నమోదు పెంచడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు, పట్టణ ప్రముఖులు మరియు పౌరులు భాగస్వాములై ఇప్పటివరకు సుమారు 2,500కి పైగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాలను తీసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. హిందూ సనాతన సమితి బృందం, రిమ్స్ వైద్య కళాశాల టీ హబ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సభ్యత్వం పొందడం అభినందనీయమన్నారు. సభ్యత్వం పొందిన వారందరికీ రెడ్ క్రాస్ గుర్తింపు కార్డులను అందజేశామని పేర్కొన్నారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ నిర్ణయం మేరకు త్వరలోనే జిల్లా నూతన పాలకవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం ఏర్పడే నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత పకడ్బందీగా, విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్, మీడియా ప్రతినిధులు అస్మత్, వెంకటేష్, రిమ్స్ వైద్య కళాశాల టీ హబ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.దువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## 50 ఏళ్ల నిరీక్షణకు తెర..

## కలెక్టర్ ప్రత్యేక చొరవతో రైతుకు 4 ఎకరాల భూమి కేటాయింపు

అదిలాబాదు లోకల్ గైడ్ ఆగస్టు 5:ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమికి హక్కు పత్రాలు లేక ఇబ్బంది పడుతున్న రైతు కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం జరిగింది. మేడిగూడకు చెందిన భావనే పార్వతీబాయికి సాత్నాల మండల పరిధిలోని మాంగుర్ల శివారులోని 35 సర్వే నంబరులో పట్టా ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో స్వాధీనం చూపలేదు. ఈ విషయాన్ని అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షిషా దృష్టికి తీసుకెళ్లడంతో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను పరిశీలించిన, అనంతరం పాత 35 సర్వే నంబరు పట్టాను రద్దు చేసి, ప్రస్తుతం సాగులో ఉన్న 59 సర్వే నంబరులోని 4 ఎకరాల భూమినే అధికారికంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధ శతాబ్ద కాలం నాటి సమస్య పరిష్కారం కావడంతో సదరు రైతు కుటుంబం బుధవారం కలెక్టర్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో సాత్నాల మండల తహసీల్దార్ రామారావు, లబ్ధిదారు కుమారుడు భావనే దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో జిల్లా గ్రంథాలయాలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 5జిల్లా వ్యాప్తంగా నూతన గ్రంథాలయాల ఏర్పాటుతో పాటు పాత భవనాలకు అవసరమైన మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి గ్రంథాలయాల అభివృద్ధి, ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పాఠకులకు, ముఖ్యంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నిరంతరం ఉపయోగపడేలా గ్రంథాలయాల్లో ఆధునిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నూతన లైబ్రరీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని, మరమ్మతులు అవసరమైన పాత భవనాల పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను సూచించారు. గ్రంథాలయాల బలోపేతానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.సురేష్ బాబు, జిల్లా సంక్షేమాధికారి మిల్కా, జిల్లా పంచాయతీ అధికారి, రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు..

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 5 జిల్లాలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి నిరంతరం వలసలు పెరుగుతాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి జోగు రామన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చేరిన నాయకులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఒకలా మాట్లాడి, గెలిచిన తర్వాత పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.దీపాయిగూడ గ్రామంలో బీజేపీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆశారెడ్డితో పాటు బీజేపీ సీనియర్ నాయకులు సత్యకర్ జనార్ధన్, సీడం కిషన్, ఆత్రం తులసిరామ్, దాసరి వంశీ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మోసపూరిత హామీలు, ప్రజావ్యతిరేక వైఖరిని గుర్తించిన కారణంగానే బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.బీజేపీ పార్టీలో ఎమ్మెల్యే కుటుంబానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, సాధారణ పార్టీ కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి సారించకుండా, స్వలాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో గట్టి గుణపాఠం ఎదుర్కొంటారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నితిన్ రెడ్డి, బొల్లి గంగన్న, బండి స్వామి, బద్దం పోతారెడ్డి, అల్లకొండ అశోక్, గంద్రత్ అశోక్, దేవర్తి గణేష్, సామ రాకేష్ రెడ్డి, కోరెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ

## ఇంకుడు గుంతలతోనే సాధ్యం - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే చర్యలు చేపట్టండి

ముదిగొండ మండలం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో బైక్ పై ప్రయాణించి సామాజిక ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ముదిగొండ, ఆగస్టు- 05 : లోకల్ గైడ్:వర్షపు ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం మధిర నియోజకవర్గం మదిగొండ మండలం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ బైక్ పై ప్రయాణించి పంట పొలాల్లో నీటి కుంటలు, పంట కుంటలు, ఊట కుంటలు, గ్రామంలో నిర్మించే సామాజిక ఇంకుడు గుంతలు, ఫాం పాండ్, నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వర్షపు ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఊట కుంటలు (పర్కొలేషన్ ట్యాంకు లు), పంట కుంటలు (ఫార్మ్ పాండ్స్), బోర్బావుల రీఛార్జ్ నిర్మాణాలను విస్తృ తంగా చేపట్టాలని ఆదేశించారు. ఫార్మ్ పాండ్స్ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని, అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్, బోర్ బావుల రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు బోర్ బావుల రీచార్జ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలాల పెంపు, నీటి వృథా నివారణపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో అధికారులు స్థానిక సర్పంచ్ ఇతర వార్డు సభ్యులు, ఎల్నినో వాతావరణ పరిస్థితుల గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతీ గ్రామపంచాయతీలో నిర్దేశిత లక్ష్యం మేరకు పంట కుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సరైన పంట విత్తనాలు ఎలా ఎంపిక చేసుకోవాలో రైతులకు వివరించాలన్నారు. వాన నీటి సంరక్షణ చర్యలలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ప్రజలు, రైతులకు తెలియ జేయాలన్నారు. వర్షపు నీటిని సంరక్షిం చుకునే పద్ధతులను విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేపట్టే చర్యలలో భాగంగా ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న వీఓ భవనం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దారు రవి కుమార్, ఎంపిడివో విజయ, గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి స్వాతి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## బోనాల ఉత్సవాలు భక్తి సంప్రదాయాలకు ప్రతీక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

సంగెం గ్రామ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్





( లోకల్ గైడ్ షాద్ నగర్ )కేశంపేట మండలం సంగెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రవీందర్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేణుగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ శకీల్, మాజీ ఎంపీటీసీ యాదగిరి, సర్పంచ్ రామకృష్ణ, నాయకులు బల్వంత్ రెడ్డి, భగవాన్ రెడ్డి, జమాల్ ఖాన్, పుండరీకం గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, సలీం, అనిల్ గౌడ్, మన్సూర్, వంశీ, పురుషోత్తం తదితరులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అందె బాబన్న జన్మదిన వేడుకలు -- పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేపీ నాయకులు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, మహేందనెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్, చెంది మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీకృష్ణ, శ్రీనివాస్ చారి, పిట్టల సురేష్, రవి నాయక్, జమ్ముల నరసింహులు, వెంకన్నల వెంకటేష్, కాసూజి శివ, హరీష్, వెంకటేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొని బాబన్న కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ సుదీర్ఘకాలంగా ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న అందె బాబన్న సేవా రాజకీయాలకు నిదర్శనమని కొనియాడారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో పాటిస్తున్న క్రమశిక్షణ, టైం పంక్చువక్రమశిక్షణ, టైం పంక్చువాలిటీ, నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావం ఆయన వ్యక్తిత్వ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయన నాయకత్వం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, విజయాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రం విడుదల

అదిలాబాద్ జిల్లాఉట్నూర్,(లోకల్ గైడ్) ఆగస్టు 5: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం 2026 నిర్వహణలో భాగంగా ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. బుధవారం ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికతో పాటు కరపత్రాన్ని కూడా అధికారికంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొని, ఆగస్టు 9న ఉట్నూర్‌లో కేపీ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రజలకు పిఓ మంద మకరందు పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సమాజ ఐక్యత కోసం అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ టేకం భీంరావు, మంగం విషం రావు, రాజ్ గోండు సేవ సమితి వెడ్మ కొద్దు పటేల్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీసీ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యం: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్

-ఏఐఎఫ్ బీ పార్టీ లో భారీగా చేరికలు

**పెద్దపల్లి , ఆగస్టు 5: (లోకల్ గైడ్ )వచ్చే శాసనసభ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీసీ ఎమ్మెల్యేను గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. బహుజన రాజ్య స్థాపన కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 25వ వార్డులో కుక్క చరణ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం ఆనందదాయకమని, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు బహుజన వర్గాల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కుక్క కనకరాజు, మెహరాజ్, 25వ వార్డు సభ్యుడు మాచర్ల సాగర్, కుక్క అజయ్, కుక్క ఆదర్శ్, కుక్క శ్రావణ్, పేర్క నరేష్, చిలుక శశికుమార్, ఈర్ల గోపిచంద్, కుక్క రాజు, కుక్క దేవయ్య, కుక్క లక్ష్మయ్య, కుక్క రామస్వామి, ఈర్ల సాయి ప్రసన్న, రామగళ్ల ధనశ్రీ, కుక్క జీవన్, ఈర్ల నికిత, కుక్క సౌమ్య, చిలుక మల్లిక, ఎరుగురాల సుమలత, బొంకూరి నిర్మల, కుక్క విజయ, తుంగపిండి సుకన్య తదితరులు పాల్గొన్నారు.**

# కత్తి మీద సాములా జర్నలిస్టుల వృత్తి...

## ప్రజాస్వామ్య పరిరక్షణలో కలం యోధుల సవాళ్లు...

ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిజం వృత్తి ఎంత గొప్పదో, అంతే ప్రమాదాలతో కూడుకున్నది. "జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము" అనే సామెత నేటి పరిస్థితులకు అక్షరాలా సరిపోతుంది. ప్రజలకు నిజాలను చేరవేయడం, అధికార వ్యవస్థను ప్రశ్నించడం, సమాజంలో జరుగుతున్న అవకతవకలను వెలుగులోకి తేవడం వంటి బాధ్యతలను జర్నలిస్టులు నిత్యం నిర్వర్తిస్తున్నారు.వార్త రాయడం మాత్రమే జర్నలిస్టు పని కాదు. సమాజం పలకని గొంతుకగా మారడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, బాధితులకు న్యాయం జరిగేలా వ్యవస్థ దృష్టికి తీసుకెళ్లడం కూడా జర్నలిస్టు ధర్మం. ప్రజలకు తెలియని నిజాలను వెలుగులోకి తీసుకురావాలంటే ఎన్నో అడ్డంకులను దాటాల్సి వస్తుంది. అందుకే ఈ వృత్తిని "కత్తి మీద సాము"తో పోలుస్తారు.జర్నలిస్టు కలం కేవలం వార్తలను రాయడానికి మాత్రమే కాదు, సమాజానికి దిశానిర్దేశం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. అలాంటి విలువైన వృత్తిని గౌరవించడం, నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను ప్రోత్సహించడం సమాజ శ్రేయస్సుకు అవసరం. నిజం కోసం నిరంతరం పోరాడే జర్నలిస్టుల సేవలు ప్రజాస్వామ్యానికి శాశ్వత బలంగా నిలుస్తాయి.నిజాన్ని వెలికితీసే క్రమంలో బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ జోక్యాలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక విమర్శలు ఎదుర్కోవడం నేటి జర్నలిస్టులకు సాధారణ విషయంగా మారింది. ఒక వార్త కోసం గంటల తరబడి శ్రమించడం, విపత్తులు, ప్రమాదాలు, ఘర్షణ ప్రాంతాల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమాచారాన్ని సేకరించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనం.ఒక వార్త ప్రజల జీవితాలను మార్చగలదు. అక్రమాలను బయటపెట్టిన కథనాల కారణంగా అవినీతి అధికారులపై చర్యలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలలో లోపాలు, ప్రజా సమస్యలు, వైద్య నిర్లక్ష్యం, పర్యావరణ విధ్వంసం, భూకబ్జాలు, అక్రమ మైనింగ్, కల్తీ ఆహార పదార్థాల వంటి అంశాలు జర్నలిస్టుల కథనాల ద్వారానే వెలుగులోకి వచ్చాయి. అనేక సందర్భాల్లో ప్రజా ఉద్యమాలకు జర్నలిజమే బీజం వేసింది.ఒక వార్త పాఠకుడి చేతికి చేరేలోపు జర్నలిస్టు అనేక దశలను దాటుతాడు. సమాచార సేకరణ, సంబంధిత పత్రాల పరిశీలన, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, అధికారుల స్పందన, వాస్తవ నిర్ధారణ, చట్టపరమైన అంశాల పరిశీలన వంటి ప్రక్రియల అనంతరమే విశ్వసనీయ కథనం రూపుదిద్దుకుంటుంది. ఈ క్రమంలో ఓ జర్నలిస్ట్ యొక్క ఎన్నో గంటల శ్రమ, మానసిక ఒత్తిడి, ఆర్థిక వ్యయం దాగి ఉంటుంది.వార్త సేకరణ నుంచి వార్త ప్రచురితమైన అనంతరం సైతం జర్నలిస్ట్ ప్రాణాలకు ముప్పు ఉండటంతో పాటు వారి కుటుంబాల్లో అనుక్షణం ఆందోళన ఉండటం నగ్నసత్యం. వరదలు, అగ్నిప్రమాదాలు, అల్లర్లు, అంటువ్యాధులు, యుద్ధ వాతావరణం, ప్రమాద ప్రాంతాలు... ఎక్కడ సంఘటన జరిగినా ముందుగా చేరేది జర్నలిస్టే. ప్రజలకు నిజమైన సమాచారం అందించాలనే కర్తవ్యంతో వారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తుంటారు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులు కూడా నిరంతరం ఆందోళనలో ఉంటారు.సమాజంలో మార్పుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వాలను జవాబుదారులుగా నిలబెట్టడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. అందువల్ల వారి స్వేచ్ఛ, భద్రత, వృత్తిపరమైన హక్కులను కాపాడడంలో ప్రభుత్వాలతో పాటు ప్రతి ప్రజాస్వామ్య సమాజం బాధ్యతగా గుర్తించాలి.డిజిటల్ యుగంలో అనునిత్యం జర్నలిస్టులకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. సోషల్ మీడియా విస్తరణతో క్షణాల్లో సమాచారం వ్యాప్తి చెందుతోంది. అయితే అదే వేగంతో తప్పుడు వార్తలు, మార్ఫింగ్ వీడియోలు, దుష్ప్రచారం కూడా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజాన్ని నిర్ధారించి ప్రజలకు అందించడం జర్నలిస్టులకు మరింత క్లిష్టమైన బాధ్యతగా మారింది. వేగం కోసం వాస్తవాలను విస్మరించకుండా, విశ్వసనీయతను కాపాడుకోవడం నేటి జర్నలిజానికి అతిపెద్ద పరీక్ష.ఆర్థిక సంక్షోభం మీడియా రంగాన్ని వెంటాడుతోంది. డిజిటల్ మీడియా పెరుగుదలతో సంప్రదాయ మీడియా సంస్థలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. చిన్న, మధ్య తరహా మీడియా సంస్థల యాజమాన్యాలతో పాటు మీడియా రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే వాస్తవాన్ని ఎవరు కాదనరు. పత్రికల్లో పనిచేసే అనేక మంది జర్నలిస్టులు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, సంక్షేమ పథకాల కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్నారు.జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉంటేనే నిజం వెలుగులోకి వస్తుంది. భయరహిత వాతావరణంలో పనిచేసే అవకాశం కల్పించినప్పుడే జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను బయటపెట్టగలరు. మీడియా స్వేచ్ఛ అనేది జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, ప్రజల తెలుసుకునే హక్కుకు కూడా పునాది. జర్నలిస్టుల భద్రత, వృత్తిపరమైన స్వాతంత్ర్యం, సంక్షేమం కోసం ప్రభుత్వాలు, సమాజం, మీడియా సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.కలం ఒక ఆయుధం కాదు... సమాజానికి అద్దం లాంటిది. జర్నలిస్టు చేతిలోని కలం ఎవరినీ లక్ష్యంగా చేసుకునే ఆయుధం కాదు; సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రతిబింబించే అద్దం. ఆ అద్దంలో కనిపించే లోపాలను సరిదిద్దుకోవడం వ్యవస్థ బాధ్యత. నిజాన్ని రాసే ప్రతి జర్నలిస్టు ప్రజాస్వామ్యానికి కాపలాదారుడే. అందుకే జర్నలిస్టులను గౌరవించడం అంటే ప్రజాస్వామ్య విలువలను గౌరవించినట్టే



.-డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుసైనీ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ సెల్: 9849073143

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\